

# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 29 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 51 పేజీలు : 4 వెల : రూ 3-00

# గ్రామాల్లో మళ్లీ సహకార వ్యవస్థ బలోపేతం కావాలి: సీఎం జగన్



తాడేపల్లి: గతంలో సహకార రంగంలోని డెయిరీలను స్వప్రయోజనాలకు మళ్లించారని, కొందరు సహకార డెయిరీలను తమ ప్రైవేటు సంస్థలుగా మార్చుకున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న అమూల్ పాలవెల్లువ, మత్స్యశాఖపై సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. సహకార రంగాన్ని వ్యవస్థీకృతంగా ధ్వంసం చేశారని తెలిపారు. హెరిటేజ్‌కు మేలు చేయడానికి ఏ సహకార సంస్థనూ సరిగ్గా నడవనీయని పరిస్థితులను సృష్టించారని అన్నారు. అమూల్ ప్రవేశించిన తర్వాత రాష్ట్రంలోని డెయిరీలకు తప్పక ధరలు పెంచాల్సి వచ్చిందని అన్నారు. అమూల్ వచ్చాక లీటరుకు రూ.5 నుంచి రూ.15ల వరకూ అదనపు ఆదాయం వచ్చిందని గుర్తుచేశారు. రేట్ల పరంగా ఈ పోటీని కొనసాగించడం ద్వారా పాడిరైతులకు మరింత మేలు జరుగుతుందని సీఎం జగన్ అన్నారు.మహిళల సుస్థిర ఆర్థికాభివృద్ధికోసం ఆసరా, చేయూత లాంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తమ ఆదాయాలు పెంచుకునే మార్గంలో చాలా మంది మహిళలు పాడిపశువులను కొనుగోలు చేశారని తెలిపారు. వారికి మరింత చేయూత నివ్వడానికి బీఎంసీయూలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల పాడి వ్యాపారంలో ఇవి చాలా కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బీఎంసీయూల నిర్వహణను పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు.దానివల్ల మహిళలకు మరింత మేలు జరుగుతుందని, మహిళలకు మేలు కలిగే దిశగా ఈ చర్యలను చేపడుతున్నామని సీఎం జగన్ అన్నారు. పారదర్శక సహకార వ్యవస్థ ద్వారా మహిళలకు మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో మళ్లీ సహకార వ్యవస్థబలోపేతం కావాలని అన్నారు. చిత్తూరు డెయిరీని పునరుద్ధరించాలి సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య రూపొందించిన జగనన్న పాలవెల్లువ మహిళా డెయిరీ సహకార సంఘం–కార్యదర్శికి మార్గదర్శకాలు, జగనన్న పాలవెల్లువ–శిక్షణా కరదీపిక పుస్తకాలను సీఎం జగన్ ఆవిష్కరించారు. ప్రజలకు పౌష్టికాహారం అందించడమే కాదు, స్థానిక వినియోగాన్ని పెంచడంద్వారా ఆక్వా రైతులకు మంచి ధరలు కల్పించేందుకు ఆక్వాహబ్‌లు, రిటైల్ వ్యవస్థలను తీసుకు వస్తున్నామని సీఎం జగన్ అన్నారు. ఇది జరక్కపోతే సరిగ్గా పంట చేతికి వచ్చే నాటికి దళారులు సిండికేట్ అయ్యి రేట్లు తగ్గిస్తున్నారని అన్నారు. ప్రాసెసింగ్ చేసేవాళ్లు, ఎక్స్‌పోర్ట్ చేసేవాళ్లు సిండికేట్ అవుతున్నారని పలు దఫాలుగా రైతులు ఆరోపిస్తున్నారని తెలిపారు. దీనికి పరిష్కారంగా ప్రీప్రాసెసింగ్, ప్రాసెసింగ్, రిటైల్‌రంగాల్లోకి ప్రభుత్వం అడుగుపెడుతోందని పేర్కొన్నారు.పౌష్టికాహారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే కాదు, మత్స్య ఉత్పత్తులకు స్థానిక వినియోగాన్ని పెంచడం ద్వారా ఆక్వా రైతులకు మంచి ధరలు కల్పించాలన్నదే లక్ష్యమని తెలిపారు. ఎగుమతులకు అవకాశం ఉన్న మత్స్య ఉత్పత్తుల పెంపకంపై అవగాహన, ప్రచారం, శిక్షణ కల్పించాలని తెలిపారు. రైతులను ఆదిశగా ప్రోత్సహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆక్వా రైతులకు మేలు చేసేందుకు ఫీడ్, సీడ్‌లో నాణ్యత కోసం, రైతుల్ని దోచుకునే విధానాలను అడ్డుకోవడం కోసం కొత్తగా చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆక్వారంగానికి ఇచ్చే సబ్సిడీలు రైతులకు నేరుగా అందేలా చూడాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఆక్వా రైతులకు మరింత మేలు చేయడానికి తగిన ఆలోచనలు చేయాలని అధికారులకు తెలిపారు. ఆక్వా హబ్‌ల్లో భవిష్యత్తులో చిన్న సైజు రెస్టారెంట్ కూడా పెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఫిష్ ఆంధ్రా లోగోను సీఎం వైఎస్ జగన్ విడుదల చేశారు. ఆక్వాహబ్‌లు, అనుబంధిత రిటైల్ దుకాణాల ద్వారా దాదాపు 40వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.జనవరి 26 నాటికి దాదాపు 75?80 హబ్‌లను, 14వేల రిటైల్ అవుట్‌లెట్లు అందుబాటులోకి వస్తాయని, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ప్రి ప్రాసెసింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను సిద్ధం చేస్తామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. 10 ప్రాసెసింగ్‌ప్లాంట్లు, 23 ప్రి ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనివల్ల మార్కెట్లో సిండికేట్‌కు చెక్ పెట్టగలుగుతామని, రైతులకు మంచి ధరలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. నాలుగు ఫిషింగ్ హార్బర్లలో పనులు మొదలయ్యాని అధికారులు సీఎం జగన్‌కు వెల్లడించారు. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడల్లో తొలివిడతగా ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జూన్?జులై నాటికి ఈ నాలుగు ప్రారంభానికి సిద్ధం చేస్తామని సీఎం జగన్‌కు అధికారులు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను ఆవిష్కరించిన ఆదిమూలపు సురేష్



విజయవాడ: తెలుగు, సంస్కృత అకాడమి, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం విజయవాడలో జరిగింది. రాష్ట్ర విద్యాశాఖమంత్రి ఆదిమూలపు సురేష్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి సతీష్‌చంద్ర, అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, సంచాలకులు వి. రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. "ఏపీ విభజన తర్వాత తెలుగు అకాడమీ హైదరాబాద్‌లో ఉండిపోయింది. గత ప్రభుత్వం తెలుగు అకాడమీని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగు అకాడమీని ప్రారంభించాం. తెలుగు, సంస్కృతి అకాడమీగా మార్పు చేసి భాషాభివృద్ధికి కృషి చేస్తున్నాం. అకాడమీ ఏర్పాటు తర్వాత మొదటి సారిగా ఇంటర్ పాఠ్యపుస్తకాలని రూపొందించి ముద్రించడం అకాడమీ ఘనవిజయం" అన్నారు. "తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలలో ఇపుడు ముద్రణ జరిగింది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరానికి సంబంధించి 54 పుస్తకాలని ముద్రించాం. పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకి తెలుగు అకాడమీ పుస్తకాలు ఉపయోగపడతాయి. డీఎస్సీ లాంటి పోటీ పరీక్షలకి అనుగుణంగా పుస్తకాలు ముద్రించాం. డిగ్రీ, అనువాద పుస్తకాలు, ప్రాచీన, ఆధునిక పుస్తకాల ముద్రణకి తెలుగు, సంస్కృత అకాడమీ చర్యలు తీసుకోవాలి. తెలంగాణా నుంచి ఏపీకి రావాల్సిన తెలుగు అకాడమీ నిధులు, ఉద్యోగుల విషయమై సుప్రీం తీర్పుకి అనుగుణంగా ముందుకు వెళ్తాం. తిరుపతి కేంద్రంగా తెలుగు, సంస్కృతి అకాడమీ నడుస్తోంది. అన్ని సమస్యలు పరిష్కరించి తెలుగు, సంస్కృత అకాడమీని బలోపేతం చేస్తాం" అన్నారు.

### తెలుగు అకాడమీ పుస్తకాలంటే విద్యార్థులకు మక్కువ: లక్ష్మీపార్వతి

తెలుగు అకాడమీ విభజనపై ఎపికి అనుకూల మైన తీర్పు వచ్చిందన్నారు తెలుగు, సంస్కృతి అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీ పార్వతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "వచ్చే నెల మొదటి వారంలోపు తెలుగు అకాడమీ విభజన పూర్తి అవుతుందని భావిస్తున్నాం. తెలుగు అకాడమీ ముద్రించే పుస్తకాలపై విద్యార్థులలో మక్కువ ఎక్కువ. పుస్తకాలలో నాణ్యత ఉంటుందని భావిస్తారు.

# బద్వేలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా దాసరి సుధ: సజ్జల


తాడేపల్లి: బద్వేలు ఉపఎన్నికను సీరియస్‌గా తీసుకుంటామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బద్వేల్ ఉపఎన్నిక విషయంలో ఇప్పటికే వెంకట సుబ్బయ్య భార్య సుధ అభ్యర్థిగా ఉంటారని సీఎం చెప్పారు. చనిపోయిన వ్యక్తి కుటుంబం నుంచి టికెట్ ఇవ్వడం మా సంప్రదాయం. సానుభూతిగా మిగిలిన వారు పోటీ ఉండకపోవడం సాంప్రదాయం.ఒకవేళ పోటీ పెట్టినా ఎంత సీరియస్‌గా తీసుకోవాలో



అలానే తీసుకుంటాం. నంద్యాల ఎన్నికకు ఈ ఎన్నికకు పోలిక లేదు. నంద్యాల ఉప ఎన్నికలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పెద్ద జనరల్ ఎన్నికలుగా తీసుకున్నారు. రూ.100 కోట్ల వరకు పంచారు. పథకాలు ఆగిపోతాయని భయపెడితే ఆ ఫలితాలు వచ్చాయి. అయితే ఈ ఎన్నికలు మా ప్రభుత్వం గత రెండేళ్లలో చేసింది చెప్పుకోవడానికి ఇదొక అవకాశం. ప్రజల అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకోవడం మాకూ అవసరం. మెజారిటీ గతంలో వచ్చిన దానికంటే ఎక్కువ రావచ్చు అని సజ్జల అన్నారు

# వాతావరణాన్ని తట్టుకునే వంగడాలను విడుదల చేసిన మోదీ

### ప్రత్యేక లక్షణాలున్న 35 కొత్త పంట రకాలను జాతికి అంకితం చేసిన ప్రధాని



న్యూఢిల్లీ : వాతావరణ పరిస్థితులను తట్టుకోగలిగే 35 వంగడాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం విడుదల చేశారు. వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి అతి పెద్ద సవాలు అని మోదీ పేర్కొన్నారు. వాతావరణ మార్పులపై పోరాటాన్ని మరింత పెంచవలసిన అవసరం ఉందన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ఓ ప్రకటనలో ఈ వివరాలను తెలిపింది. మోదీ మంగళవారం విడుదల చేసిన వంగడాలకు ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని పీఎంఓ తెలిపింది. వాతావరణ మార్పులను తట్టుకోగలిగే టెక్నాలజీలను ఉపయోగించుకోవడం పట్ల అవగాహనకు ఈ వంగడాలు దారి చూపుతాయని పేర్కొంది. ఈ వంగడాలను భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధిపరచింది. వాతావరణ మార్పులు, పోషకాహార లోపం సవాళ్ళను ఎదుర్కొనగలిగేలా వీటిని అభివృద్ధిపరిచింది. ఇవి వాతావరణ మార్పులను తట్టుకుని నిలవగలవు. వీటిలో పోషక విలువలు అత్యధికంగా ఉంటాయి. కొమ్ము శనగలు, కందులు, సోయాబీన్, వరి, గోధుమలు, జొన్నలు, మొక్కజొన్న, క్వినోవా, బక్‌వీట్ (ఒక తరహా గోధుమలు) వంటివాటిని అభివృద్ధి చేసింది. ఇవి కరువు కాటకాలను తట్టుకోగలవు. వాతావరణ మార్పుల వల్ల ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన దేశంలో జనాభా పెరుగుతోందని, దీనికి అనుగుణంగా తగిన ఆహారాన్ని, పోషకాహార భద్రతను కల్పించడంపై దృష్టి పెట్టాలని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులను తట్టుకోగలిగే వ్యవసాయ నవ కల్పనల కోసం కార్యక్రమాన్ని 2011లో ఐసీఏఆర్ ప్రారంభించింది.ప్రధాని నరేంద్రమోదీ ఇవాళ ప్రత్యేక లక్షణాలున్న 35 రకాల నూతన పంటలను జాతికి అంకితం చేశారు. ఈ 35 పంట రకాలను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఏఆర్) అభివృద్ధి చేసింది. ప్రస్తుతం ప్రధాన సవాళ్లుగా ఉన్న పర్యావరణ మార్పులు, పోషకాహారలోపాన్ని ఎదుర్కోవడమే లక్ష్యంగా ఈ నూతన పంట రకాలను అభివృద్ధి చేశారు. అన్ని ఐకార్ ఇన్‌స్టిట్యూట్‌లు, కేంద్ర, రాష్ట్రాల అగ్రికల్చర్ యూనివర్సిటీతోపాటు కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.ప్రధాని కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇవాళ జాతికి అంకితం చేసిన 35 పంట రకాల్లో పర్యావరణ మార్పు లను అరికట్టే లక్షణాలతోపాటు పోషకాహార పాళ్లు ఎక్కువగా ఉన్నాయి. కొత్త పంట రకాల్లో కరువును తట్టుకుని పెరిగే సెనగలు, వంధ్యత్వం లేని కందులు, త్వరగా దిగుబడినిచ్చే సోయాబీన్, వ్యాధి నిరోధకశక్తిగత వివిధ వరి వంగడాలు, జీవసంవర్ధనం చేసిన గోధుమలు, పెర్ల్ మిల్లెట్, జొన్నలు, బక్‌వీట్, వింగ్‌డ్ బీన్, ఫాబా బీన్ ఉన్నాయి.

# పంజాబ్ పీసీసీ చీఫ్ పదవికి సిద్ధూ రాజీనామా

చండీగఢ్: పంజాబ్ రాజకీయాలు మళ్లీ రసవత్తరంగా మారాయి. పంజాబ్ పీసీసీ చీఫ్ పదవికి నవజ్యోత్‌సింగ్ సిద్ధూ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఏఐసీసీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీకి పంపించారు. అయితే, మొన్నటిదాకా పట్టుబట్టి కెప్టెన్ అమరీందర్ సింగ్ ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయేలా చేసిన సిద్ధూ.. ఇప్పుడు పీసీసీ చీఫ్ పదవికి రాజీనామా చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. సిద్ధూ ఆకస్మికంగా రాజీనామా చేయడంపై రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇటీవల పంజాబ్ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కెప్టెన్ అమరీందర్‌సింగ్‌ను పదవి నుంచి దించడమే లక్ష్యంగా పీసీసీ చీఫ్ సిద్ధూ పావులు కదిపారు. చివరకు అధిష్ఠానాన్ని ఒప్పించి అమరీందర్‌ను గద్దె దించేందుకు ప్లాన్ చేశారు. అయితే



ముందే ఈ విషయాన్ని పసిగట్టిన అమరీందర్ సీఎం పదవికి రాజీనామా సమర్పించారు. ఆ తర్వాత చరణ్‌జీత్‌సింగ్‌ను నూతన ముఖ్యమంత్రిగా నియమించడం, కొత్తమంత్రివర్గం కొలువుదీరడం చకచకా జరిగిపోయాయి. ఈ క్రమంలో సిద్ధూ పీసీసీ చీఫ్ పదవిలోకి వచ్చిన 72 గంటలకే రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది.

# భారత మీడియాపై బైడెన్ వ్యాఖ్యలను సమర్థించిన వైట్ హౌస్

వాషింగ్టన్ : అమెరికన్ మీడియా కన్నా భారతీయ మీడియా ప్రవర్తన బాగుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చేసిన వ్యాఖ్యలపై దుమారాన్ని తగ్గించేందుకు వైట్ హౌస్ ప్రయత్నించింది. అమెరికన్ మీడియాపై ఆయన వ్యాఖ్యలు కఠిన స్వభావంగలవి కాదని తెలిపింది. బైడెన్ శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపినపుడు ఈ సంఘటన జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం వైట్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆ సమయంలో మీడియా ప్రతినిధులు కొన్ని ప్రశ్నలు సంధించారు. అప్పుడు జరుగుతున్న చర్చకు సంబంధం లేని అంశాలపై అమెరికన్ మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో బైడెన్ స్పందించారు.



అమెరికన్ మీడియా కన్నా భారతీయ మీడియా మెరుగ్గా ప్రవర్తించిందన్నారు. ఓ విదేశీ ప్రభుత్వాధినేత సమక్షంలో సంబంధం లేని అంశాలపై అమెరికన్ మీడియా ప్రతినిధులు ప్రశ్నలు వేయడంతో ఈ వ్యాఖ్యలు చేశారు. దీంతో అమెరికన్ పాత్రికేయులు సోమవారం వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ జెన్ సాకీని ప్రశ్నల్లో ముంచెత్తారు. బైడెన్ వ్యాఖ్యలను జెన్ సాకీ సమర్థించారు. చర్చనీయాంశానికి కట్టుబడి లేరని మాత్రమే బైడెన్ అన్నారని తెలిపారు. బైడెన్ కోవిడ్ వ్యాక్సిన్ల గురించి మాట్లాడాలనుకున్నారన్నారు. కొన్ని ప్రశ్నలు దానిపై వచ్చాయన్నారు

# గుర్రం జాషువాకు సీఎం వైఎస్ జగన్ నివాళులు



తాడేపల్లి: నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి గుర్రం జాషువా గారు. అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పాటుబడిన నవయుగ కవి చక్రవర్తి ఆయన. తెలుగు వారికి ఎన్నో ఆణిముత్యాల్లాంటి రచనలను అందించిన జాషువా గారి జయంతి సందర్భంగా ఘన నివాళి" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# 'పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది'

### వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు

తాడేపల్లి: పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షాలకు ఉత్తరాంధ్ర, కృష్ణా, గోదావరి జిల్లాల్లో పంటనష్టం జరిగిందని, పంట నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులను నియమించామని తెలిపారు. ఇరిగేషన్ కాలువలను చక్కదిద్దేందుకు చర్యటు చేపట్టామని పేర్కొన్నారు. ప్రభుత్వంపై తప్పుడు విమర్శలకే టీడీపీ పరిమితమైందని మండిపడ్డారు.డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబును మించినవాళ్లు



లేరని ఎద్దేవా చేశారు. దుర్భిక్ష పరిస్థితుల నుంచి అనంత జిల్లా బయటపడుతోందని తెలిపారు. వాస్తవాలను పక్కదారి పట్టించేలా టీడీపీ నేతల వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. విత్తనాల కోసం గతంలో రోజుల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు.

# సంపాదకీయం

బుధవారం 29 సెప్టెంబరు 2021

## ప్రపంచంలో 31 శాతం మందికే వ్యాక్సిన్

గ్లోబలీకరించబడిన ప్రపంచంలో వ్యాక్సినేషన్ విషయంపై మొత్తం ప్రపంచాన్ని యూనిట్‌గా తీసుకుని ఆలోచించాలే గాని ఏ ఒక్క దేశం, లేక రాష్ట్రం పరిధిలో ఆలోచించకూడదు. కానీ పశ్చిమ దేశాలు సరిగ్గా దానికి వ్యతిరేక దిశలో, చాలా సంకుచితంగా ఆలోచిస్తున్నాయి, నిర్ణయాలు చేస్తున్నాయి. గనుకనే వ్యాక్సినేషన్ విషయంలో ప్రపంచం నేటికీ నత్త నడక నడుస్తోంది. తెల్లవారితే స్వేచ్ఛ గురించీ, మానవ హక్కుల గురించి ఇల్లెక్కి ప్రచారం చేసే పశ్చిమ దేశాల కాపట్యాన్ని కరోనా వ్యాక్సినేషన్ పూర్తిగా ఎండగడుతోంది. ప్రపంచంలో నేడు అభివృద్ధి చెందిన టెక్నాలజీని, అందుబాటులో ఉన్న నిధులను కరోనా కట్టడికి స్వేచ్ఛగా ఉపయోగించి ఉంటే ఈ సరికే ప్రపంచంలోని ప్రజలందరికీ పూర్తిగా కోవిడ్ వ్యాక్సినేషన్ జరిగి ఉండేది. వ్యాక్సిన్‌లను అధిగమించే కొత్త వేరియంట్లు పుట్టుకొస్తాయన్న భయం ఉండేది కాదు. ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలు గాడిన పడేవి. కానీ పేటెంట్ హక్కుల ద్వారా కోవిడ్ వ్యాక్సిన్ టెక్నాలజీని తమ వద్ద బందీగా ఉంచుకున్న పశ్చిమ దేశాల బహుళజాతి సంస్థలు టెక్నాలజీని పేద, మధ్య ఆదాయ దేశాలకు అందకుండా అడ్డుకున్నాయి. వ్యాక్సిన్‌లు తయారు చేసే సంస్థల నుండి సేకరించి పేద దేశాలకు అందించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన 'కోవాక్స్' పథకానికి సరిపడా నిధులివ్వకుండా బిగపట్టాయి. చివరికి ఉత్పత్తి అయిన వ్యాక్సిన్ డోస్‌లను కూడా డబ్బుతో పెద్ద ఎత్తున కొనుగోలు చేసి పేద దేశాలకు అందకుండా చేశాయి. తమ దేశాల్లో పౌరులకు వ్యాక్సిన్ డోస్‌లు వేయగా మిగిలిపోయిన డోస్‌లు వ్యర్థమవుతున్నాయి గానీ పేద దేశాలకు మాత్రం అందడంలేదు. ఫలితంగా నేడు ప్రపంచ వ్యాపితంగా కోవిడ్ వ్యాక్సినేషన్‌లో ధనిక దేశాలకూ, పేద దేశాలకూ మధ్య తీవ్రమైన అంతరాలు ఏర్పడ్డాయి. సెప్టెంబర్ 20 వరకు ప్రపపంచ వ్యాపితంగా 594 కోట్ల డోస్‌ల కోవిడ్ వ్యాక్సిన్‌లు వేశారు. ప్రపంచ జనాభా 2021 సెప్టెంబర్ నాటికి 790 కోట్లు. అంటే ప్రపంచం లోని ప్రతి 100 మంది జనాభాకూ 77 మందికి ఒక్క డోస్ వ్యాక్సిన్ వేశారన్న మాట. కానీ జాన్సన్ అండ్ జాన్సన్ వంటి చాలా కొద్ది వ్యాక్సిన్‌లు మినహా మిగిలినవి ఒక్క డోస్ వేస్తే పూర్తి వ్యాధి నిరోధకత రాదు. అందువల్ల పూర్తి వ్యాధి నిరోధకత రావాలంటే ప్రపంచంలోని పెద్దలు, పిల్లలు అందరికీ కలిపి 90 శాతం మందికి రెండు డోస్‌లు వేయాలి. అంటే ప్రతి 100 మంది ప్రజలకు 180 డోస్‌లు వేసిన దేశం పూర్తిగా వ్యాధి నిరోధకత సాధించినట్లు లెక్క. ఒక్క దేశంలో పూర్తి వ్యాధి నిరోధకత వస్తే సరిపోదు. ప్రపంచమంతా రావాలి. ఎందుకంటే ఏ ఒక్క దేశంలో పూర్తి వ్యాధి నిరోధకత రాకపోయినా ఆ దేశంలో ప్రబలిన కోవిడ్ వైరస్‌లో ప్రస్తుత వ్యాక్సిన్‌లకు లొంగని కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చే ప్రమాదం ఉంది. ఈ కొత్త వేరియంట్లు తిరిగి ప్రపంచమంతటా వ్యాపిస్తే మళ్లీ వాటి వ్యాప్తిని నిరోధించడానికి కొత్త వ్యాక్సిన్‌లు తయారు చేయాలి. మళ్లీ ప్రపంచ ప్రజలందరికీ వాటిని వేయాలి. అంటే మళ్లీ కొత్త చక్రం ప్రారంభమవుతుందన్న మాట. ఈ రెండేళ్లలో కోవిడ్-19 ఆర్థిక, ఆరోగ్య, సామాజిక రంగాల్లో సృష్టించిన బీభత్సాన్ని గమనిస్తే ప్రపంచమంతటా పూర్తి వ్యాక్సినేషన్ త్వరగా పూర్తి చేయకపోతే వచ్చే ప్రమాదం ఏమిటో మనకు తెలుస్తుంది. రెండు డోస్‌లు వేసినా కూడా మాసాలు గడిచే కొద్దీ ప్రజల్లో రోగనిరోధక శక్తి క్రమంగా తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల రెండు డోస్‌లు వేసేవారికి కూడా త్వరలో బూస్టర్ డోస్ వేయాల్సి రావచ్చునని అంటున్నారు. ఇప్పటికే టర్కీ, ఇజ్రాయిల్ వంటి దేశాలు తమ పౌరులకు బూస్టర్ డోస్‌లు కూడా వేయడం ప్రారంభించాయి. ఇదంతా పరిశీలించినప్పుడు మనకేం అర్ధమవుతుంది? గ్లోబలీకరించబడిన ప్రపంచంలో వ్యాక్సినేషన్ విషయంపై మొత్తం ప్రపంచాన్ని యూనిట్‌గా తీసుకుని ఆలోచించాలే గాని ఏ ఒక్క దేశం, లేక రాష్ట్రం పరిధిలో ఆలోచించకూడదు. కానీ పశ్చిమ దేశాలు సరిగ్గా దానికి వ్యతిరేక దిశలో, చాలా సంకుచితంగా ఆలోచిస్తున్నాయి, నిర్ణయాలు చేస్తున్నాయి. గనుకనే వ్యాక్సినేషన్ విషయంలో ప్రపంచం నేటికీ నత్త నడక నడుస్తోంది. మొత్తం ప్రపంచ జనాభాలో 30.6 శాతం మందికి మాత్రమే నేటికి పూర్తిగా కోవిడ్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. ధనిక దేశాలు ఇతర వ్యాక్సిన్ సంస్థల నుండి వ్యాక్సిన్‌ను కొనేసి నిల్వ పెట్టుకుని తమ దేశ పౌరులకు మాత్రమే ఉపయోగించడం వల్ల అవి వ్యాక్సినేషన్‌లో ఇతర దేశాల కన్నా ముందున్నాయి. అమెరికా 54.4 శాతం పౌరులకు పూర్తిగా (రెండు డోస్‌లు) వ్యాక్సిన్ వేయగా, బ్రిటన్ 66.4 శాతం, ఫ్రాన్స్ 63.7, జర్మనీ 62.4, జపాన్ 52.4, కెనడా 68.8, ఇటలీ 64.6 శాతం చొప్పున పూర్తి వ్యాక్సినేషన్ చేశాయి. ఇవన్నీ జి7 దేశాలు. ఐరోపా లోని మిగిలిన ధనిక దేశాలు కూడా చాలా వరకు 50 శాతం పైగా పౌరులకు పూర్తి వ్యాక్సినేషన్ చేశాయి. వీటితో పోలిస్తే ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా ఖండాల్లోని పేద దేశా పరిస్థితి మరీ ముఖ్యంగా ఆఫ్రికా లోని అనేక దేశాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఉదాహరణకు నైజీరియాలో ఇప్పటి వరకు 0.82 శాతం మంది పౌరులకు మాత్రమే పూర్తి వ్యాక్సినేషన్ జరిగింది. అంగోలాలో 3.1 శాతం, మొజాంబిక్‌లో 2.5, ఉగాండాలో 0.91, ఘనాలో 1.3, సూడాన్‌లో 0.8 శాతం పౌరులకు వ్యాక్సిన్ వేశారు. సెప్టెంబర్ నాటికి మొత్తం ఆఫ్రికాలోని 54 దేశాల్లో 10 శాతం ప్రజలకు పూర్తి వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 42 దేశాలు లక్ష్యానికి బారెడు దూరంలోనే ఉండిపోయాయి. మొత్తంగా చూసినప్పుడు ఆఫ్రికాలో సగటున 3 శాతం మందికి మాత్రమే రెండు డోస్‌ల వ్యాక్సిన్ ఇచ్చారు. ఇందులో కూడా తీవ్రమైన వ్యత్యాసాలున్నాయి. యూరప్‌కు దగ్గరగా ఉన్న ఉత్తరాఫ్రికా దేశాలు బాగా ముందున్నాయి. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో ఒక్క శాతం కన్నా తక్కువ మందికి పూర్తి వ్యాక్సిన్ వేసిన దేశాలు అత్యధికం ఉన్నాయి. డిసెంబర్ నాటికి దేశంలో 80 శాతం మంది ప్రజలకు పూర్తి వ్యాక్సిన్ వేయాలన్న లక్ష్యానికి మనం ఇంకా చాలా దూరంలోనే ఉండిపోయాం. దేశంలో ఇప్పటి వరకు 80.5 కోట్ల డోస్‌ల వ్యాక్సిన్ వేశారు. మన దేశ జనాభా 136 కోట్లు. 56 శాతం మందికి ఒక్క డోస్ వ్యాక్సిన్ వేశారు. కానీ పూర్తి వ్యాక్సిన్ (రెండు డోస్‌లు) వేసింది మాత్రం 13.3 శాతం మందికే. పిల్లలతో సహా దేశంలోని 90 శాతం మందికి వ్యాక్సిన్ వేయాలంటే ఇంకా సుమారు 160 కోట్ల డోస్‌లు వేయాలి. అంటే ఇప్పటి వరకు పూర్తయింది మూడింట ఒక వంతు మాత్రమే. ప్రజలను మోసగించడం కోసం ప్రతి రోజూ మోడీ ప్రభుత్వం వేయాల్సిన డోస్‌లు గురించి చెప్పకుండా వేసిన డోస్‌ల గురించి, ఇతర దేశాలతో పోల్చి చెబుతోంది. కానీ కరోనా ప్రమాదం వ్యాక్సిన్ వేసిన వారితో కాదు వేయనివారితో వస్తుంది. అందువల్ల కరోనా మహమ్మారిని అరికట్టాలన్నా, కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చి సరికొత్త ప్రమాదం రాకుండా ఉండాలన్నా మాటల గారడీలు చేయడం కన్నా దేశం లోని 90 శాతం ప్రజలకు అతి త్వరగా వ్యాక్సిన్‌లు వేయడం ముఖ్యం. పశ్చిమ దేశాలు ఒక వైపు వ్యాక్సిన్‌లను పెద్దఎత్తున కొనేసి తమ దేశ పౌరుల కోసం నిల్వ పెట్టుకుంటున్న సమయంలో ఇతర దేశాలకు పెద్ద ఎత్తున వ్యాక్సిన్ సరఫరా చేయడానికి భారత్ ముందుకొచ్చింది.

# మళ్లీ జనసేన.. టీడీపీ దోస్త్

విజయవాడ, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో రాజకీయంగా మరో పొత్తు పొడవనుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకత్వం ఉమ్మడి అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన పరిషత్ ఎన్నికల్లో చాలా చోట్ల జనసేన, టిడిపి కలిసి వ్యవహరించాయి. పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నచోట్ల తెలుగుదేశం, జనసేన ప్రభావం చూపించాయి. గత ఎన్నికల్లోనూ జనసేన ఓట్లు చీలిపోవడంతో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలయ్యిందనే అభిప్రాయంతో ఆ పార్టీ నాయకులు ఉన్నారు. బిజెపితో కలిసి వెళ్లడం ద్వారా ఉపయోగం లేకపోగా దళిత, మైనార్టీ యువత పార్టీకి దూరమయ్యారనే అభిప్రాయం జనసేన నాయకుల్లో ఉంది. జనసేనలో కొంతమంది తెలుగుదేశంతో పొత్తును వ్యతిరేకిస్తున్నా ఇప్పుడును రాజకీయ పరిస్థితుల్లో తప్పదనిఒప్పిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వరుస కేసులు, సంబంధం లేనివ్యక్తుల పైనా కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ కేసులు సర్వసాధారణంగా మోపేస్తున్నారని దీన్ని అడ్డుకోవాలని టిడిపి భావిస్తోంది. చంద్రబాబు ఇంటిపైకి వైసిపి నాయకులు దాడికి వెళ్లడాన్ని జనసేన కూడా తీవ్రంగా ఖండించింది. ఒకవైపు చంద్రబాబు, మరోవైపు పవన్‌కల్యాణ్‌ను టార్గెట్ చేసుకుని వైసిపి నాయకత్వం విమర్శలు చేస్తుండటంతో ఒంటరిగా ఎదుర్కోలేమనే అభిప్రాయానికి జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ వచ్చినట్లు తెలిసింది. ఇప్పటి వరకూ తెలుగుదేశం నాయకత్వం మొత్తాన్ని కేసుల్లో ఇరికించారని, గతకొద్దికాలంగా జనసేన నాయకత్వాన్ని టార్గెట్ చేశారని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఉమ్మడి కార్యాచరణ ద్వారా రంగంలోకి దిగాలని అంచనాకు వచ్చినట్లు తెలిసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో కలిసి వెళ్లడం ద్వారా జనసేన కంటే బిజెపికే ఎక్కువ లాభం జరుగుతోందని, అదే సమయంలో బిజెపి నాయకత్వం జనసేనను అసలు పట్టించుకోవడం లేదనే దు:ఖం కొందరు జనసేన నాయకుల్లో ఉంది. ఇటీవల జనసేన, టిడిపి మధ్య చర్చలు జరుగుతున్నాయని తెలిసి బిజెపి కేంద్ర నాయకత్వం పవన్‌కల్యాణ్‌ను ఢిల్లీ పిలిపించుకుని బిజెపితో కలిసి పనిచేయాలని, తగు న్యాయం చేస్తామని చెప్పి బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ బిజెపితో తెగదెంపులు చేసుకుంటారని కొందరు చెబుతుంటే అలాంటిదేం లేదు వైసిపికి వ్యతిరేకంగా ఉండడం వరకే టిడిపితో కలుస్తారనీ, బిజెపితో దూరం కారని ఇంకొందరంటున్నారు. 2018 వరకు బిజెపితో కలిసి ప్రభుత్వం నడిపి ఆఖరు ఏడాది విడగొట్టుకొని దూరమైన టిడిపి నితిరిగి బిజెపి దగ్గరకు చేర్చే ప్రయతుంలో జనసేన ఒక సాధనమా అన్న సందేహాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి ఎలా వ్యవహరిస్తుందో కూడా వేచి చూడాలి!

# మమత గెలుపు నల్లేరు మీద నడకే

కోల్ కత్తా, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)బెంగాల్ లో ఉప ఎన్నికలు ఉత్కంఠను కలిగిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ లో మూడు స్థానాలకు ఈ నెల 30న ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి మమత బెనర్జీ భవానీపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మమత బెనర్జీని ఓడించడానికి బీజేపీ శతవిధాలుగా ప్రయత్నిస్తుంది. ఇక్కడ పార్టీ విజయం కోసం సువేందు అధికారి మరోసారి ప్రయత్నం చేస్తున్నారు. దీంతో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల మధ్య పోరు రసవత్తరంగా సాగుతుందిపశ్చిమ బెంగాల్ లో కొంతకాలం క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మమత బెనర్జీ ఓటమి పాలయ్యారు. తనకు పట్టున్న భవానీపూర్ ను కాదనుకుని ఆమె నందిగ్రామ్ నుంచి పోటీ చేశారు. అయితే సువేందు అధికారి చేతిలో మమత బెనర్జీ పరాజయం పాలయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా టీఎంసీ విజయం సాధించినా మమత బెనర్జీ ఓటమి పాలు కావడం విశేషం. అయితే మమత బెనర్జీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారుముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరునెలల్లో చట్ట సభలకు మమత బెనర్జీ ఎన్నిక కావాల్సి ఉంది. భవానీపూర్ లో విజయం సాధించిన టీఎంసీ నేత చేత రాజీనామా చేయించి మరీ ఆమె పోటీలోకి దిగుతున్నారు. మరోవైపు భవానీపూర్ ఎన్నికను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇక్కడ పార్టీ బాధ్యతలను సువేందు అధికారికి అప్పగించారు. ఆయన గత కొన్ని రోజులుగా అక్కడే మకాం వేసి పార్టీ విజయం కోసం పనిచేస్తున్నారు. ఇక బీజేపీ కేంద్ర మంత్రులు భవానీపూర్ చుట్టూనే ప్రదిక్షిణలు చేస్తున్నారు. కేంద్రమంత్రలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తుండటం విశేషం. సువేందు అధికారి బృందం ప్రతి ఓటును కీలకంగా తీసుకుని ప్రయత్నం చేస్తుంది. ప్రచారం హోరెత్తిపోతుంది. అయితే ఇక్కడ మమత బెనర్జీని ఓడించడం అంత సులువు కాదు. పార్టీ అధికారంలో ఉండటం, మమత ముఖ్యమంత్రిగా ఉండటం వంటి కారణాలు బీజేపీ ఆశలపై నీళ్లు చల్లుతాయనే చెప్పాలి. మొత్తం మీద గెలుపు ముందే ఖరారయినా బీజేపీ మాత్రం కనీసం మెజారిటీ తగ్గించాలన్న ప్రయత్నంలో ఉంది.

# రాంగ్ రూట్ లో కమలం దారా...

విజయవాడ, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)బీజేపీకి రాజకీయం తెలియదు అనుకోవడానికి లేదు కానీ అతి ఉత్సాహం మాత్రం ఉందని అర్ధమవుతోంది. లేకపోతే కొత్తగా ఈడొచ్చిన పిల్లలా తెగ హుషార్ చేస్తోంది. నిజానికి ఏపీలో బీజేపీకి ఇపుడు రాజకీయంగా ఏ మాత్రం సానుకూలత లేదు అన్నది రాజకీయం తెలిసిన వారు అంటున్న మాట. ఏపీకి బీజేపీ చేసిన ద్రోహం జనాలకు కళ్ళ ముందు ఉంది. కాంగ్రెస్ పక్కనే బీజేపీని నిలబెడుతున్నారు. మరి బీజేపీకి ఈ హడావుడి ఎందుకు వచ్చింది అంటే కేంద్రంలో ఉంది కాబట్టి అన్న సమాధానమే వస్తోంది. మోడీని చూపించి ఏపీని కొల్లగొడదామనుకుంటే మళ్లీ నోటాతోనే పోటీ పడాలని కూడా అంటున్నారు. టీడీపీ చలువతో 2014 ఎన్నికల్లో గెలిచిన విష్ణు కుమార్ రాజు లాంటి వారు ఇపుడు పెద్ద నోరు చేస్తున్నారు. వైసీపీ సర్కార్ మరో మూడున్నరేళ్ళు అధికారంలో కొనసాగడం కష్టమట. ఇలాంటి పిల్లి శాపాలు పెట్టిన చంద్రబాబు ఇపుడు గమ్మున ఉన్నారు. అది అధికార యావ. అత్యాశ అని జనం కూడా అర్ధం చేసుకున్నారు కాబట్టే బాబు కంప్లీట్ సైలెంట్ అంటున్నారు. అయినా బాబు అనుకున్నా ఏదోలే అనుకోవచ్చు. మొత్తం ఏపీలోని 175 సీట్లల్లో క్యాడర్ ఉంది కాబట్టి బాబు సై అన్నా చెల్లుతుంది. ఇప్పటికిపుడు ఎన్నికలు పెట్టినా టీడీపీయే వైసీపీని ఎదుర్కొనే పార్టీ అన్నది ఆ మాత్రం రాజకీయం తెలిసిన వారికి కూడా అర్ధమయ్యే విషయం. కానీ బీజేపీకి ఏపీలో ఏముందో కానీ ఎగిరెగిరిపడడమే కాదు తమ వాచాలత్వం కూడా నేతలు చూపిస్తున్నారు. ఇదే ఆ పార్టీని మరింతగా దెబ్బ తీస్తుందని అంటున్నారు. అయినా ఓడగొట్టడానికి జగన్ మరీ అంత తేలికగా కనిపిస్తున్నారా అన్నదే పెద్ద చర్చ. ఇక బీజేపీలో మరో నేత ఉన్నారు. ఈయన కనీసం ప్రజా ప్రతినిధిగా ఇప్పటిదాకా నెగ్గినది లేదు. తానున్న రాయలసీమ ప్రాంతంలో బీజేపీకి అన్ని చోట్లా ఎపుడూ డిపాజిట్లు రాకపోవడమే ఆయనకూ తెలుసు. అయినా గట్టి హెచ్చరికలు చేస్తున్నాడు. బీజేపీతో పెట్టుకుంటే నిప్పుతో చెలగాటమేనట. మాతో పెట్టుకోవద్దు జగన్ అంటూ గట్టిగానే సవాల్ చేస్తున్నాడు. అయినా పెట్టుకోవడానికి ఏపీలో బీజేపీ ఎక్కడ ఉందని విష్ణు ఇలా అంటున్నారో అర్ధం కావడంలేదు కదా. అంటే ఒక అంతర్వేది, ఒక అమలాపురం అంటూ చలో పోలో అంటే అదే బీజేపీకి బలం బలగం అని రెడ్డి గారు ఎలా అనుకుంటున్నారో ఎవరికీ అర్ధం కాదు. టీవీల ముందు కూర్చుని డిబేట్లలో తొడగొట్టడం కాదు పోలింగ్ బూత్ వద్ద ఓట్లు తేవడం ఎలా అన్నది బీజేపీ నేతలు మరచిపోబట్టే ఈ నేల విడిచి సాము చేస్తున్నారు అనిపిస్తోంది. మతం ఒక మత్తు మందు అంటారు మేధావులు. నిజానికి ఆ మత్తు ఇపుడు చాలా మందికి పూర్తిగా దిగిపోయింది. వివిధ కారణాల వల్ల, ఆర్థిక సమస్యల వల్ల ఎవరి మత విశ్వాసాలు ఎవరికి వారు పాటిస్తూ పొట్ట కూటి కోసం నానా పాట్లు పడుతున్నారు. చూడబోతే ప్రజా సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. వాటి మీద బీజేపీ నాడూ నేడూ కూడా చేసిన ఆందోళనలు పెద్దగా లేవని విమర్శలు ఉన్నాయి. కడుపు కాలి జనం కరోనా వేళ కటకటలాడుతూంటే మతం పేరు చెప్పి రెచ్చగొట్టుడు రాజకీయం చేయడంతో ఉచితానుచితాలు కమలనాథులకే తెలియాలి మరి. నిజానికి బీజేపీకి ఏపీలో గట్టి పట్టు రావాలంటే కేంద్రంతో చెప్పించి ఒప్పించి అర్జంటుగా ప్రత్యేక హోదాను తీసుకురావడమే సరైన విధానం. అది జనంలో ఉన్నబాగా కోరిక. జగన్, చంద్రబాబులను మించాలంటే ఇంతకు మించిన మార్గం బీజేపీకి వేరేది లేదు. అంతే తప్ప గుళ్ళూ గోపురాలు అంటూ రాంగ్ ట్రాక్ పడితే మళ్ళీ చేదు ఫలితాలే వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు

# తమ్ముళ్ల అస్త్రసన్యాసం

విజయవాడ, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీకి ఇబ్బందులు తప్పడం లేదు. వరసగా నేతలు అస్త్ర సన్యాసం చేస్తున్నారు. పార్టీపై విశ్వాసం క్రమంగా సన్నగిల్లడంతో పాటు వైసీపీ స్పీడ్ పెంచడంతో కొందరు రాజకీయాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నారు. తాము వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోమని చంద్రబాబుకు చెబుతున్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని చంద్రబాబు చెప్పడంతో మరికొందరు నేతలు కూడా పోటీకి దూరమవుతున్నారు. ఇప్పటికే రాయపాటి సాంబశివరావు సయితం తాను పోటీకి దూరమని ప్రకటించారు. తన కుటుంబ సభ్యులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. ఇక తాజాగా రాయలసీమలోని ముఖ్యనేతలు కొందరు రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో కోట్ల సూర్యప్రకాశరెడ్డి ఒకరు. వయసు పరంగా, ఆరోగ్యపరంగా సమస్యలు తలెత్తడంతో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావిస్తున్నారు. తన సతీమణి కోట్ల సుజాతమ్మ మాత్రం ఆలూరులో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని, తాను మాత్రం పార్లమెంటుకు పోటీ చేసే అవకాశాలు తక్కువని ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో అసెంబ్లీ సెగ్మంట్లలో వైసీపీ బలంగా ఉంది. ఒక్క కర్నూలు టౌన్ నియోజకవర్గంలో తప్ప టీడీపీ ఎక్కడా బలంగా లేదు. ఇప్పటికే రెండు సార్లు నుంచి కోట్లసూర్యప్రకాశ్ రెడ్డి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. మరోసారి పోటీ చేసి హ్యాట్రిక్ పరాభావాన్ని మూటకట్టుకోవడానికి సిద్ధంగా లేరని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇదే సమయంలో మరో ఎంపీ కూడా ఇదే స్టాండ్ ను తీసుకున్నట్లు తెలిసింది. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం మాజీ సభ్యుడు నిమ్మల కిష్టప్ప సయితం పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. త్వరలో చంద్రబాబు దృష్టికి తేనున్నారు. పుట్టపర్తి, పెనుకొండ అసెంబ్లీల నుంచి తాను పోటీ చేయాలని భావిస్తున్నారు. కానీ పార్టీ అధినాయకత్వం బీకే పార్థసారధికి పగ్గాలు ఇవ్వడంతో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అందుకే గత కొన్నాళ్లుగా నిమ్మల కిష్టప్ప పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మొత్తం మీద మరో ఇద్దరు సీనియర్ నేతలు పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది

# నందమూరి నాయక అంటూ నినాదాలు

విజయవాడ, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీకి ప్రత్యర్థి వైసీపీ పై విజయం సాధించడం కన్నా ముందు నందమూరి కుటుంబాన్ని ప్రసన్నం చేసుకోవడం సవాల్ గా మారిందనే చెప్పాలి. తెలుగుదేశం పార్టీ స్థాపించిందే నందమూరి కుటుంబం. ఆకుటుంబం చేతుల్లో నుంచి చంద్రబాబు పార్టీని తీసుకుని మూడు దశాబ్దాలుగా జెండాను ఎగరేస్తున్నారు. పార్టీ ఈ స్థాయిలో ఉందనడానికి చంద్రబాబే కారణం. దానిని ఎవరూ కాదనలేరు. కానీ చంద్రబాబు జమానా అయిపోయింది. ఆయనను పార్టీ క్యాడర్ కూడా అవుట్ డేటెడ్ నేతగానే చూస్తున్నారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ నామస్మరణ పార్టీలో పెరిగిపోతుంది. కాబోయే సీఎం అంటూ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలను ప్రతి చోట టీడీపీ క్యాడర్ ప్రదర్శించడం సర్వసాధారణమయిపోయింది. చంద్రబాబు పాల్గొన్న ర్యాలీల్లోనూ, సభల్లోనూ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు కట్టడం, ఆయనకు అనుకూలంగా నినాదాలు చేయడం చంద్రబాబుకు తలనొప్పిగా మారిందనే చెప్పాలి. కుప్పం నియోజకవర్గంలోనే చంద్రబాబుకు ఈ పరిస్థితి ఎదురైంది. తెలుగుదేశం పార్టీ కరడుగట్టిన అభిమానులు జూనియర్ ఎన్టీఆర్ రాకను కోరుకుంటున్నారు. వారికి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకత్వంపై నమ్మకం లేదు. ఎన్టీఆర్ అభిమానులంతా చంద్రబాబుకు యాంటీ అయినట్లే కన్పిస్తుంది. అలాగే టీడీపీ క్యాడర్ కూడా జూనియర్ అంటే మక్కువ చూపిస్తున్నారు. తాజాగా వినాయక చవితి ఉత్సవాల్లోనూ జూనియర్ ఎన్టీఆర్ నినాదాలు విన్పించడం విశేషం. ఇది ఎక్కడో కాదు టీడీపీకి పట్టున్న కృష్ణా జిల్లాలోనే. కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గంలో జరిగిన వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు కన్పించాయి. కాబోయే సీఎం అంటూ క్యాడర్ నినదించింది. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు కాగిత వెంకట్రావు కుటుంబానికి చెందిన ఫ్లెక్సీలు కన్పించాయి కానీ ఎక్కడా చంద్రబాబు, లోకేష్ ఫొటోలు లేకపోవడం విశేషం. రాను రాను జూనియర్ ఎన్టీఆర్ రావాలన్న క్యాడర్ డిమాండ్ ఎక్కువవుతోంది. ఆయన రాజకీయాల్లోకి వస్తారో? రారో తెలియదు కాని రావాలన్న కోరిక మాత్రం బలంగా క్యాడర్ లో ఉంది. మరి చంద్రబాబు దీనిని ఎలా అధిగమిస్తారన్నది చూడాలి

# రెండేళ్లూ... అగ్ని పరీక్షే

విజయవాడ, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)జగన్ రావాలి. కావాలి అన్న వారే పెదవి విరుస్తున్నారా అంటే జవాబు అవును అనే వస్తోంది. ప్రస్తుతం ఏపీలో గ్రౌండ్ రియాలిటీలో ఎవరి నోట విన్నా ఇదే మాట వినిపిస్తోంది. ఎవరికైనా తమకు మేలు చేస్తేనే మంచి నేత అంటారు. కానీ జగన్ మాత్రం పేదలు, పథకాలూ అంటూ అక్కడే ఆగిపోయారు. దానికి మించి ఆయన ఒక్క పని కూడా కొత్తగా చేయలేకపోతున్నారు. జగన్ కోసం ఎంతో చేసిన ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఆయన పట్టించుకోవడంలేదు. మరో వైపు చూస్తే ఏపీలో ఎన్నో వర్గాలు ఉన్నాయి. వారంతా ఈ ప్రభుత్వం వచ్చాక తమకేమి చేసింది అని ప్రశ్నిస్తున్నారు. తాము పన్నులు కడితే పేదలకు పంచి తమ సంచికి చిల్లు పెడుతున్నారు అన్నది మధ్యతరగతి వర్గాల భావన. ఇక ఉన్నత వర్గాలు సైతం ఏపీలో ఏమీ జరగడంలేదు అంటూ తేల్చేస్తున్నారు. ఇదిలా ఉంటే జగన్ ఇపుడు అతి పెద్ద ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. దాని నుంచి బయటపడడం జగన్ వల్ల అవుతుందా ? అంటే కాదనే నూటికి అరవై శాతం అంటున్నారు. ఏపీలో బండి నడవాలి అంటే ఆదాయ మార్గాలు పెరగాలి. కానీ జగన్ అనుభవ లేమితో ఉన్న పరిశ్రమలకే ఇబ్బందులు తెస్తున్నారు. కొత్తగా మరేమీ రాకుండా పోతున్నాయి. ప్రభుత్వ పారిశ్రామిక విధానం కూడా అయోమయంగా ఉందని అంటున్నారు. నిజానికి జగన్ ఒక పారిశ్రామికవేత్తగా సక్సెస్ అయ్యారు. ఆయనే సీఎం అయిన వేళ పరిశ్రమలు ఏపీకి రాకపోవడం విడ్డూరమే అంటున్నారు. ఏపీకి ఏటా లక్ష కోట్లకు పైగా వివిధ మార్గాల దాకా ఆదాయం వస్తుంది. దాని మీద అప్పులు చేయాల్సి ఉండేది. కానీ జగన్ సీఎం అయ్యాక ప్రభుత్వ ఆదాయాలు గణనీయంగా పడిపోయాయి. డెబ్బై వేల కోట్లు దాటి ఆదాయాలు రావడంలేదు. దానికి తోడు జగన్ హామీలతో ఖర్చులు పెరిగాయి. కరోనా కూడా తోడు కావడంతో రెవెన్యూ ఎక్కడికక్కడ దారుణంగా పడిపోయింది. ఈ నేపథ్యంలోనే జగన్ జీతాలు కూడా ఉద్యోగులకు ఇవ్వలేకపోతున్నారు అంటున్నారు. ఇక ఇదే పరిస్థితి ఇంకా కొనసాగితే ఏదో సమయంలో ఏపీ కోలాప్స్ స్టేజ్ కి చేరుకుంటుంది అంటున్నారు. ఏపీ పాలన, ఆర్థిక విషయాల మీద అవగాహన ఉన్న వారు జగన్ వీటిని డీల్ చేయడం కష్టమే అనేస్తున్నారు. ఏపీకి ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభం నుంచి జగన్ బయటపడితే అది అద్భుతమే అవుతుంది అని కూడా వారు అంటున్నారు. సరిగ్గా ఈ పాయింటే ఇపుడు అపోజిషన్ లో ఉన్న టీడీపీలో ఆశలు రేపుతోంది. జగన్ ఏమీ కాకుండా ఒక ఫెయిల్యూర్ సీఎం గా మిగిలిపోతే ఏపీలో ఎప్పటికీ అధికారం తమ దగ్గరే ఉంటుంది అని పసుపు పార్టీ పెద్దలు తలపోస్తున్నారు. మరి రావాలి జగన్ కాదు, గెలవాలి జగన్ అని ఆయన శ్రేయోభిలాషులు ఇపుడు అంతా కోరుకుంటున్నారు. ఏదేమైనా వచ్చే రెండేళ్లు అటు జగన్‌కు పెద్ద అగ్నిపరీక్షే..

# రైతులకు మరో గుదిబండ

శ్రీకాకుళం, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)ద్ర ప్రభుత్వ షరతులు రాష్ట్రంలోని రైతుల మెడకు చుట్టుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ బోర్లకు డిజిటల్ వాటర్ ఫ్లో మీటర్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పంటలకు వినియోగిస్తోన్న భూగర్భ జలాలకు లెక్కగట్టేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు ద్వారా ఇది అమలు కానుంది. కేంద్ర ప్రభుత్వం విధించిన షరతుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు బిగిస్తోన్న విషయం విదితమే. శ్రీకాకుళం జిల్లాలో ఈ ప్రక్రియను ఇప్పటికే పూర్తి కాగా మిగిలిన జిల్లాల్లో అమలు చేస్తోంది. తాజాగా బోర్లకు నీటి మీటర్ల ఏర్పాటుతో రైతుల మెడకు మరో ఉచ్చు బిగిస్తోంది. నీటివనరుల విస్తరణ, నాణ్యత, లభ్యతను పెంపొందించడం లక్ష్యం అంటూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టును 2016-17 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను ప్రపంచ బ్యాంకు అప్పుగా ఇస్తోంది. దేశవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలంటే రూ.3,680 కోట్ల బడ్జెట్ అవసరమని అంచనా వేసి, ఇందులో 50 శాతం ప్రపంచ బ్యాంకు అప్పుగా ఇవ్వనుంది. ప్రాజెక్టు కాలపరిమితి 2016-17 నుంచి 2023-24 వరకు నిర్దేశించింది. 2016 ఏప్రిల్ ఆరో తేదీన మోడీ కేబినెట్ దీన్ని ఆమోదించింది. రుణం కోసం 2017 ఏప్రిల్ 14న ఒప్పందం కుదుర్చుకుంది. కాలపరిమితి సమీపిస్తుండడంతో దీని వేగవంతానికి బిజెపి ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ ప్రాజెక్టు అమలుపై ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా హైడ్రాలజీ ప్రాజెక్టును త్వరిగగతిన పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రాష్ట్రంలోని ప్రతి మండలం నుంచి ఒక్కొక్క గ్రామం చొప్పున ప్రతిపాదనలు పంపాలని భూగర్భ జలశాఖ అధికారులను కోరింది. అందుకనుగుణంగా అధికారులు జాబితాలు రూపొందించి పంపుతున్నారు. పంటల సాగుకు రైతులు ఎంత మొత్తంలో నీటిని వినియోగిస్తున్నారో తెలుసుకునేందుకేనని అధికారులు పైకి చెప్తున్నా, నీటి వాడకానికి పరిమితి విధించి, అంతకు మించి వాడితే డబ్బులు వసూలు చేసే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు కూడా డిజిటల్ ఫ్లో మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం. రోజుకు రెండు లక్షల లీటర్ల కంటే ఎక్కువ నీటిని తోడితే ప్రతి అదనపు లీటరుకూ ధర నిర్ణయించి వసూలు చేయనున్నట్లు సమాచారం. జిల్లాకు చెందిన నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వి రాజులు వద్ద ప్రస్తావించగా, పరిశ్రమలకు ఫ్లో మీటరు బిగించుకోవాలని నోటీసులు ఇస్తారన్న విషయం తమకూ తెలిసిందన్నారు.

### ఎస్ వి ఆర్ స్కూల్ నందు పిట్ ఇండియా ఫ్రీడం రన్2.0 కార్యక్రమం

నెల్లూరు నెల్లూరు నగరంలోని స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్లో లో ఉన్న ఎస్ వి ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మంగళవారం పిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 2.0కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఆకుల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసుకోవడమని నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఫిట్ ఇండియా 2.0 కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు..

# టీడీపీలో జనసేన ఫీవర్

రాజమండ్రి, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ నేతలకు పరిస్థి?తి అర్థమయిపోయింది. వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగా పోటీ చేసి గెలవలేమని చంద్రబాబు పై వత్తిడి తెస్తున్నారు. జనసేనతో పొత్తుతో ముందుకు వెళ్లాలని నేతలందరూ అభిప్రాయపడుతున్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలే దీనికి ఉదాహరణ. ఎంపీపీ ఎన్నికల్లోనూ జనసేనతో సర్దుబాటు చేసుకుంటామని కామెంట్ చేయడం పార్టీ నేతల మనోగతాన్ని తెలియజేస్తుంది. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఒంటరిగా పోటీ చేసి విజయం సాధించలేదు. ఎన్నడూ లేని విధంగా గత ఎన్నికల్లో చంద్రబాబు తెగించి ఒంటరిగా పోటీ చేశారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు వంటివి తిరిగి తనను ముఖ్యమంత్రిని చేస్తాయని చంద్రబాబు భావించారు. అందుకే ఒంటరిగా పోటీ చేసి జగన్ ను నిలువరించలేమని తెలిసినా, తను తప్ప ఏపీ ప్రజలకు వేరే ఆప్షన్ లేదన్న అతి విశ్వాసంతో ఒంటరిగా బరిలోకి దిగారు. కానీ ఫలితాలను చూసిన తర్వాత తన బలమేంటో చంద్రబాబుకు అర్థంకాలేదు. ఇప్పుడు మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. అయితే ఈసారి ఎవరితోనైనా పొత్తుతోనే వెళ్లాలన్నది చంద్రబాబు ఆలోచన. జనసేన, బీజేపీ కలిసి వస్తే వెల్ అండ్ గుడ్. లేకుంటే కాంగ్రెస్ తో కలసి వామపక్షాలతోనయినా ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారు. కానీ టీడీపీలో మాత్రం జనసేన శబ్దం ఎక్కువగా వినిపిస్తుంది. జనసేనతో తప్ప ఎవరితో కలసి పోట ?చేసినా మరోసారి ఓటమి తప్పదని స్థానిక నేతలు హెచ్చరిస్తున్నారు. జనసేనకు గత ఎన్నికల్లో ఆరు శాతం ఓట్లు వచ్చాయి. జనసేనతో పొత్తు పెట్టుకోవాలని, ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సీనియర్ నేతలు సయితం చంద్రబాబుకు సూచిస్తుండటం విశేషం. అయితే ఇందుకు తగిన సమయం కాదని, పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవచ్చని చంద్రబాబు అన్నట్లు సమాచారం. పరిషత్ ఎన్నికల ఫలితాల అనంతరం జనసేన శబ్దం టీడీపీలో ఎక్కువగా విన్పిస్తుంది. సీమ, కోస్తాంధ్ర నేతల నుంచి ఈ డిమాండ్ ఎక్కువగా విన్పిస్తుంది.

# మళ్లీ యాక్టివ్ గా నల్లారి



తిరుపతి, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇటీవల కాలంలో యాక్టివ్ అయ్యారు. అయితే ఆయన తన పీలేరు నియోజకవర్గానికే పరిమితం కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పార్టీ అధినేత చంద్రబాబుకు స్పష్టం చేసినట్లు సమాచారం. పుంగనూరు బాధ్యతలను కూడా చూసుకోవాలన్న చంద్రబాబు ప్రతిపాదనను నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సున్నితంగా తిరస్కరించినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం పీలేరు నియోజవర్గంలో తన పట్టును పెంచుకోవడంపైనే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టి పెట్టారు. మండల స్థాయిలో నేతలతో ఇటీవల ఆయన సమావేశం అయ్యారు. తాను ఇకపై పీలేరు నియోజకవర్గంలోనే ఉంటానని వారికి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈసారి గెలవడమే ధ్యేయంగా పనిచేయాలని నేతలకు చెప్పడంతో పాటు వారి వ్యక్తిగత సమస్యలను కూడా పరిష్కరిస్తానని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. పీలేరు నియోజకవర్గం నల్లారి కుటుంబానికి కంచుకోట. అలాంటి కంచుకోటలో రెండు దఫాలుగా గెలుపు పిలుపు విన్పించడం లేదు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి టీడీపీ లో చేరినా ఫలితం కన్పించలేదు. మొన్నటి ఎన్నికల్లోనూ ప్రజలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని ఆదరించలేదు. అయితే ఈసారి స్థానిక వైసీపీ ఎమ్మెల్యేపై వ్యతిరేకత కన్పిస్తుంది. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకపోవడం, రోడ్లు, మంచినీటి వంటి సమస్యలను ఎమ్మెల్యే పట్టించుకోక పోవడంతో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇప్పటి నుంచే రంగంలోకి దిగాలని భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారని తెలుస్తోంది. పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఓడించాలని తనకు ఉన్నప్పటికీ ఎక్కువ సమయాన్ని పీలేరుకే కేటాయిస్తానని చంద్రబాబు తో చెప్పారు. తాను ఇతర సాయమంతా చేస్తానని, కానీ ప్రత్యక్షంగా ఎక్కువ సమయం అక్కడ కేటాయించలేనని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రత్యర్థిని ఓడించడం కంటే తాను గెలవడమే ఈసారి ముఖ్యమని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి డిసైడ్ అయ్యారు. అందుకే చంద్రబాబు ప్రపోజల్ కు నో చెప్పారంటున్నారు.

# తిరుపతి ప్రైవేట్ పరం

తిరుపతి, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)తిరుపతి రైల్వేస్టేషన్‌ను కేంద్ర ప్రభుత్వం లీజుకు ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాల్సిందిపోయి టెండర్లు పిలిచి ప్రైవేట్ వారికి అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. విజయవాడ తరహాలో తిరుపతినీ ప్రైవేట్ వారికి ధారాదత్తం చేయనుంది. దీనివల్ల తిరుపతి వచ్చే భక్తులపై భారాలు పడనున్నాయి. ముందుగా రైల్వే సంస్థకు చెందిన రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించి అభివృద్ధి చేసిన అనంతరం టెండర్లు పిలవనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే కమర్షియల్ ఆఫీసర్ ప్రదీప్ తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారతదేశాన్ని అమ్మకానికి పెట్టింది. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతోంది. మరోవైపు నేషనల్ మోనిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో వచ్చే నాలుగేళ్లలో ఆరు లక్షల కోట్ల రూపాయలను సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా ప్రభుత్వ ఆస్తులను దీర్ఘకాలం లీజుకు ఇచ్చేందుకు రంగం చేసింది. తిరుపతి రైల్వే స్టేషన్‌ను కూడా ఈ జాబితాలో చేర్చింది. దేశంలో ఆదాయాన్ని సమకూర్చే రైల్వే స్టేషన్లలో తిరుపతి ఒకటి. రోజుకు రూ.35 లక్షల ఆదాయం ఆర్జిస్తూ లాభాల బాటలో నడుస్తోంది. తిరుపతి రైల్వే స్టేషన్లో భాగంగా ఉన్న సిఆర్‌ఎస్, తిరుచానూరు, తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఈ రైల్వేస్టేషన్ నిర్వహణను తాము భరించలేమంటూ టికెట్ల రిజర్వేషన్ తప్ప ప్లాట్ ఫారాలు, పార్కింగ్ స్థలాలు, షాపులు, లాకర్ రూమ్‌లు, విశ్రాంతి భవనాలు, క్యాంటీన్లు తదితర అన్నింటినీ ప్రైవేట్ వారికి అప్పగించనున్నారు. శ్రీవారి భక్తులు రైలు మార్గంలో రోజుకు 40 వేల మంది, ఇతర మార్గాల్లో ఐదు వేల నుంచి పది వేల మంది తిరుపతికి వచ్చి వెళ్తుంటారు. వివిధ రాష్ట్రాలను కలుపుతూ 26 ఎక్స్‌ప్రెస్, 12 ప్యాసింజర్ రైళ్లు తిరుపతికి భక్తులను, ప్రయాణికులను చేరవేస్తున్నాయి. 'కార్గో' రైలు ద్వారా మామిడి పండ్లు, టమాట, పాలు, కూరగాయలు తదితరాలు ఎగుమతి అవుతున్నాయి. గూడ్సుల ద్వారా నెలకు రెండు కోట్ల రూపాయలకుపైగా ఆదాయం సమకూరుతోంది. తిరుపతి రైల్వే స్టేషన్‌ను వరల్డ్ క్లాస్ స్థాయికి తీసుకొస్తామని యుపిఎ ప్రభుత్వ హయాంలో అప్పటి రైల్వే శాఖ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని సోనియా గాంధీ హామీ ఇచ్చారు. అవి కార్యరూపం దాల్చలేదు. మోడీ హయాంలో ఈ స్టేషన్‌ను ప్రైవేట్ వారి చేతుల్లోకి పెట్టడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి

# నెల్లూరులో రోడ్డు ప్రమాదం..

## తొమ్మిది మందికి తీవ్ర గాయాలు

నెల్లూరు సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కావలి మద్దూరుపాడు జాతీయ రహ దారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. మద్దూరుపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కంటైనర్ లారీని దాటుతూ ప్రైవేట్‌బస్‌ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో9మందికి తీవ్రగాయాలయ్యాయి. మరికొంత మందికి మందికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడన తొమ్మిది మంది క్షతగాత్రులను కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా.. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వెంటనే డ్రైవర్‌కు మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించినట్లు వెల్లడించారు. ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి పాండిచ్చేరికి వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. తృటిలో పెను ప్రమాదం తప్పిందని పోలీసులు పేర్కొన్నారు.

# తుగ్లక్ పరిపాలన చూసి విసుగు పోయిన ప్రజలు

## రాబోయే రోజుల్లో మనదే అధికారం
## పాలకుర్తి తిక్కరెడ్డి

కౌతాళం సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్) రాబోయే రోజుల్లో మన తెలుగు దేశం పార్టీ దే అధికారం అని మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి అన్నారు. అయన కోసిగి మండలంలోని గెలిచిన ఐదుగురు యం పి టి సి లు కోసిగి మండలం సీనియర్ నాయకులు కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తు రెడ్డి తో కలిసి తిక్కరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ ఖచ్చితంగా అధికారం లోకి వస్తుంది అని నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారాని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండలంలోని యం పి టి సి లు కోసిగి 1 నాడిగేని శివాని, కోసిగి 2 భవనాసి రాజు , పల్లెపాడు పల్లవి, చిర్తనకల్ గట్టు లక్ష్మీ, జుమ్మలదిన్నె తలారి హనుమంతు, సీనియర్ నాయకులు చితలగేని నర్సిరెడ్డి తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి జ్ఞానేష్ నాడిగేని వీరారెడ్డి తాయన్న రంగన్న నర్సిరెడ్డి కప్పయ్య గోపాల్ భీమయ్య కోరివి హనుమంతు యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి సల్మాన్ రాజు మారేష్ తెలుగు యువత మహదేవ వెంకటేష్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుర్రంజాషువా జయంతి వేడుకలు

విజయవాడ సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్) నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 126 వ జయంతి వేడుకలను బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. జాషువా గొప్ప జాతీయ వాదని బిజెపి నేతలు కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోము వీర్రాజు మాట్లాడుతూ గుర్రం జాషువా తెలుగుసాహితీ లోకంలో అరుదైన స్థానాన్ని సాధించారన్నారు. సమాజం మెచ్చిన సహజకవిగా సోము వీర్రాజు కీర్తించారు. చిన్నిచిన్న పదాలతో పెద్ద విషయాన్ని చెప్పగల కవి గుర్రంజాషువా అన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ జాషువాలో గొప్ప జాతీయ వాది ఉన్నారని సోదాహరణంగా వివరించారు. జాషువా కలం నుండి ఎన్నో ఖండకావ్యాలు రచించ బడ్డాయన్నారు. జాతీయ కార్యదర్శి సునీల్ థియోధర్ మాట్లాడుతూ జాషువా మార్గదర్శకుడని వివరించారు. నేటి ప్రజల నాల్కల మీద జాషువా ఇంకా నానుతున్నాడంటే జాషువా ఈ సమాజానికి చేసిన సేవ వెలకట్టలేం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, జిల్లా అధ్యక్షుడు బబ్బూరి శ్రీరాం,ఓబిసి మోర్చా నాయకులు బిట్ర శివన్నారాయణ, బిజెపి మీడియా కో ఆర్డినేటర్ లక్ష్మీపతి రాజా, కార్యాలయ కార్యదర్శి పాలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనాతో సీజనల్ వ్యాధులు మాయం




హైద్రాబాద్, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)సీజనల్? వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. కరోనా ? నియంత్రణలో భాగంగా చేపట్టిన ముందు జాగ్రత్త చర్యలే సీజనల్? వ్యాధులు ప్రబలకుండా అడ్డుకోగలిగాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆఫీసర్లు చెబుతున్నారు. గతేడాది ఇదే రోజుల్లో డెంగీ, చికున్ గున్యా, మలేరియా, వైరల్? ఫీవర్స్? విజృంభించాయి. కానీ ప్రస్తుతం వరుసగా వర్షాలు పడుతున్నా సీజనల్? వ్యాధుల ప్రభావం మాత్రం అంతగా కనిపించడం లేదు. కరోనా?ను అరికట్టేందుకు గ్రామాలు, పట్టణాల్లో శానిటైజేషన్? చేయడంతో పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలూ చేపట్టారు. దీంతో డెంగీ, మలేరియా వంటి రోగాలు సోకడం లేదని అధికారులు చెబుతున్నారు. వచ్చిపోయే వైరల్? ఫీవర్స్? కంటే డెంగీ జ్వరం అత్యంత ప్రమాదకరమైందని వైద్యాధికారులు అంటున్నారు. గతేడాది జనవరి నుంచి సెప్టెంబర్? వరకు 79 డెంగీ కేసులు నమోదయ్యాయి. 32 చికున్ గున్యా, 18 స్వైన్? ఫ్లూ, మరో 16,285 వైరల్ ఫీవర్ కేసులు నమోదయ్యాయి. కానీ ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్? వరకు 16 డెంగీ కేసులే నమోదుకాగా, ముగ్గురికి చికున్ గున్యా సోకింది. ఈ కేసులు కూడా జనవరి నుంచి ఏప్రిల్? వరకు నమోదైనవే. ఆ తర్వాత మే నుంచి ఇప్పటివరకు జిల్లాలో డెంగీ, చికున్ గున్యా కేసులు నమోదు కాలేదు. వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం సీజనల్ ఫీవర్స్? వానాకాలంలోనే ఎక్కువగా వస్తుంటాయి. గతేడాది మార్చి, ఆగస్టు, సెప్టెంబర్?లోనే ఎక్కువ మంది డెంగీ బారినపడ్డారు. వైరల్? ఫీవర్స్? కూడా ఈ రెండు నెలల్లోనే ఏడు వేల మందికి సోకాయి. స్వైన్? ఫ్లూ కేసులు కూడా పూర్తిగా తగ్గుముఖం పట్టాయనే చెప్తున్నారు. కరోనా నియంత్రణలో భాగంగా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాకుండా పాటిస్తున్న జాగ్రత్తలతోనే రోగాలు మాయం అవుతున్నాయని డాక్టర్లు అంటున్నారు. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలకుండా మాస్కులు ధరించడంతో పాటు, ఫిజికల్ డిస్టెన్స్ పాటించడం అలవాటు చేసుకున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇండ్లు, అపార్ట్ మెంట్లలో ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేసుకుంటున్నారు. దీంతో దోమల వ్యాప్తి తగ్గి డెంగీ, మలేరియా జ్వరాలు కంట్రోల్ లో ఉన్నాయని తెలుస్తోంది. వైరల్? ఫీవర్స్? కాకుండా సాధారణ జ్వరాలే ఎక్కువగా వస్తున్నాయి. ఈ సీజన్? లో ఇప్పటివరకు సుమారు ఏడు వేల కేసులు నమోదయ్యాయి. జనవరి, ఫిబ్రవరి, జులై, ఆగస్టులోనే జ్వరం కేసులు రికార్డయ్యాయి. అయితే ఇవన్నీ కూడా సాధారణ జ్వరాల కిందనే ట్రీట్? చేస్తున్నారు. టైఫాయిడ్? జ్వరంతో వచ్చిన రోగులు 363 మంది ఉన్నారు. కరోనా సింప్టమ్స్ లో జ్వరం, దగ్గు, జలుబు కూడా ఉండడంతో అన్నింటికీ కలిపి ఒకటే ట్రీట్ మెంట్ ? ఇస్తున్నారు. అంటే జ్వరంతో వచ్చిన వారిని రెండు, మూడు రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నారు. ఆ తర్వాత కరోనా టెస్టులకు సిఫార్సు చేస్తున్నారు. ఎక్కువ మంది పేషెంట్లలో సాధారణ జ్వరంతో వచ్చిన వాళ్లే ఉ న్నారని డాక్టర్లు చెప్తున్నారు. మార్చి నుంచి ఇప్పటివరకు జిల్లా ప్రజలు కరోనాతోనే పోరాడుతున్నారు. ఇప్పటివరకు 14 వేల పాజిటివ్? కేసులు నమోదయ్యాయి. ఇందులో ఐదు వేల కేసులు యాక్టివ్ ?గా ఉన్నాయి. రికవరీ పర్సంటేజీ మెరుగ్గానే ఉన్నప్పటికీ రోజుకు మూడు వేల మందికి టెస్టులు చేస్తున్నారు. కనీసం 300 మందికి పాజిటివ్? వస్తోంది. ఈ వైరస్?లో భాగంగానే జ్వరం, ఫ్లూ లక్షణాలు కూడా ఉన్నాయి.

# వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెత్తించి.. మన సత్తా చాటుదాం

## తాలుకా జెస్పి నాయకులు బి సి నాగరాజు

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్) ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు మాట్లాడుతూ మొన్న హిరో శ్రీ సాయి ధరమ్ తేజ్ కు సంబంధించిన "రిపబ్లిక్" ఆడియో పంక్షన్లో మా జనసేనాధినేత, ఆరాధ్య దైవం శ్రీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడిన ప్రతి మాట చాలా నిఖచ్చితమైనవని, వీటిని జీర్ణించుకోలేక ఈ అధికారిక వైసీపీ ప్రజా ప్రభుత్వ పాలకులు, కొంత మంది సన్యాసులు, వెధవలు, ఇలా చాలా మంది పనిగట్టుకొని కామెంట్స్ చేస్తున్నారని, మరీ పనిగట్టుకొని డిబేట్స్ నిర్వహిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని, ఇలా ఎందుకు చేస్తున్నారంటే ఈ రాష్ట్రంలో మీకు ప్రత్యామ్నాయ ప్రతిపక్షం కేవలం జనసేన పార్టీ అని మీ ఆత్మసాక్షికి తెలుసుకాబట్టి ఇంతటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు, మీకు కేవలం అధికారం అనే మదం తలకెక్కిందని, మీకు ప్రజా పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేదని పేర్కొన్నారు, ఇప్పటికే ప్రజలు మీ అసమర్థ పాలనను చూస్తున్నారని పేర్కొన్నారు, ఇకముందు కూడా మీ అవినీతి, అసంబద్ధ, అపద్దాల, అహంకార పాలనను ప్రజా క్షేత్రంలో ఎండగడుతామని తెలిపారు, కావున మన జనసైనికులు సంయమనం పాటించి, రాబోయే రోజుల్లో మన అధినేత శ్రీ పవన్ కల్యాణ్ సార్ గారి పిలుపే శాసనంగా మరింత క్షేత్రస్థాయి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరమేష్, నర్సింహులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,

# అరకువేలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు చేయాలి

విశాఖపట్నం సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్అరకు వేలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం వచ్చిన పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి అడ్మిషన్ చేయాలని అరకు వేల్లీ జూనియర్ కళాశాల లో ధర్నా! సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేశారు. కరోనా కాలం కావడంతో 100% రిజల్ట్ వచ్చిన సందర్భంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీట్లు తక్కువ ఉండటం వలన అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు అడ్మిషన్ పొందలేకపోతున్నారు విద్యార్థికి కావలసిన గ్రూప్ లో సీట్లు దొరకడం లేదు దీనివలన విద్యార్థులు తన భవిష్యత్ నిర్దేశించుకోవడంలో సతమత మవుతున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని గ్రూప్ లకు సీట్లు పెంచి ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు అడ్మిషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం, అలాగే పూర్తిస్థాయిలో లెక్చరర్లు నియమించాలి. అరకు వేల్లీ జూనియర్ కళాశాలలో గర్ల్స్ హాస్టల్ లో కాంపౌండ్ వాల్ నిర్మించాలి . వాటర్ సదుపాయం కల్పించాలి. వర్షాకాలంలో కారిపోతున్న బిల్డింగ్ (తరగతి) గదులు మరమత్తు చేయాలి. అనంతగిరి డుంబ్రిగుడ మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాకల్టీ పూర్తిస్థాయిలో కల్పించాలి. విద్యార్థిని విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలి.

## రోడ్డుపై గుంతలు?రిపేర్ చేస్తున్న చెట్టుపల్లి జనసైనికులు

నర్సిపట్నం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పెద్ద బొడ్డేపల్లి నుండి చోడవరం రోడ్డు మార్గంలో చెట్టుపల్లి ఊరికి దగ్గరలో రోడ్డు గుంతలు పడి ఇప్పటికే ప్రమా దాలు జరిగితే కొంతమందికి దెబ్బలు తగలడం జరిగింది. ఈ పరిస్థితిని చూసి చెట్టుపల్లి జనసేన పార్టీ కార్యకర్తలు రోడ్డు రిపేరు చేసారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ఇదివరలో రాష్ట్ర ప్రభుత్వానికి మీరు రోడ్లు బాగు చెయ్యకపోతే మేమే చేస్తాం అన్న మాట ప్రకారం ఈరోజు మా గ్రామంలో మా అధినేత అక్టోబర్ రెండవ తారీకున చేయనప్పటికీ ముందుగానే చేయటం సహాయం చేయడంలో ముందుంటుంది పార్టీ అని వారు అన్నారు .

# రోజాకు తీవ్రమవుతున్న ఇంటిపోరు

తిరుపతి, సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)ఆర్కే రోజా.. నమ్మకమైన సమర్థవంతమైన నేత. జగన్ కు వెన్నంటి నడిచిన నేత. తన మాటల తూటాలతో విపక్షాన్ని ఇరుకున పెట్టే రోజా ఇప్పుడు తన పార్టీ అధికారంలో ఉన్నా రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారు. రోజాకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ కాదు. సొంత పార్టీ నేతలే. నగరిలో రోజా కాలు కదిపితే చాలు కయ్యానికి దిగాల్సి వస్తుంది సొంత పార్టీ నేతల మీద. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు కూడా రోజా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన లేదు. నగరిలో ఆర్కే రోజా రెండోసారి విజయం సాధించారు. వైసీపీ ఎమ్మెల్యేగా రోజా ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు. ప్రజల్లో నిత్యం ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉంటారు. కేవలం నగరికే రోజా పరిమితమవ్వరు. ఎప్పటికప్పుడు జగన్ మీద వచ్చే విమర్శలను తిప్పికొడుతుంటారు. అలాంటి రోజా రెండోసారి గెలిచిన నాటి నుంచి ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రోజాకు సొంత పార్టీలో మరింత మంది శత్రువులయ్యారు. తనకు ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్న నేతకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ఇవ్వడం రోజా జీర్ణించుకోలేక పోయారు. రోజా కూడా నేతలను తన వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేయకపోగా వ్యక్తిగతంగా శత్రుత్వం పెంచుకోవడంతో విభేదాలు మరిత ముదిరాయి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయుల వల్లనే రోజా ఇబ్బంది పడుతున్నారని, వారికి మంత్రి ఆశీస్సులున్నాయని రోజా ముఖ్యమంత్రి జగన్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఇక తాజాగా ఎంపీపీ ఎన్నికల్లోనూ రోజు? మాట చెల్లుబాటు కాకుండా చేశారు. తన సొంత సామాజికవర్గంతోనే రోజా ఘర్షణకు దిగుతున్నారు. నగరి నియోజకవర్గంలోని నింద్ర మండలంలో రోజా ఒకరిని ఎంపీపీగా పోటీ చేయించగా, పెద్దిరెడ్డి వర్గం మరొకరిని పోటీకి దింపింది. దీంతో మరోసారి రోజాకు, మంత్రి వర్గానికి మధ్య విభేదాలు బయటపడ్డాయి. రోజాను రెండుసార్లు గెలిపించి తాము తప్పు చేశామని సొంత పార్టీ నేతలే బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. మొత్తం మీద రోజు?కు అధికారంలో ఉన్నప్పటి కంటే విపక్షంలో ఉన్నప్పుడే హాయిగా ఉందట

# విజయవాడ లో దారుణం.
# వివాహమై ఏడాదిలోనే భార్య మృతి

విజయవాడ సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్) నెల్లూరు లో వివాహిత భర్త ముందు ఊరి వేసుకుని ఆత్మహత్య ఘటన మరువక ముందే... విజయవాడ లో మరో ఘటన జరిగింది. భార్యాభర్తలు అంజన్ కృష్ణ, రేణుకలకు వివాహం గత సంవత్సరం అక్టోబర్ లో జరిగింది. పెళ్లి ఘనంగా చేసారు. రెండు నెలల సక్రమంగా కాపురం జరిగింది. భర్త అంజన్ కృష్ణ మరో మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకోవడం తో భార్య రేణుక మందలించింది. మరో మహిళ తో వివాహేతర సంబంధం బయట పటడంతో తమ కుమార్తె ను అల్లుడు చిత్రహింసలకు గురిచేసేవాడని రేణుక కుటుంబసభ్యులు అరోపిస్తున్నారు. రేణుక అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. భార్యను అనేక మార్లు చనిపోవాలని తిట్టే వాడని... చివరకు చనిపోయేట్లు చేశాడని అల్లుడు పై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డ మరణానికి కారణమైన భర్త అంజన్ కృష్ణ ను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పరారీలో భర్త అంజన్ కృష్ణ రేణుక మృతికి కారణమైన భర్త అంజన్ కృష్ణ పరారీలో వున్నట్లు పోలీసులు అంటున్నారు. అతడికోసం గాలిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన విజయవాడ మొగల్రాజపురం సున్నం బట్టిల వద్ద జరిగింది.

# నకిలీ నోట్ల తయారీ ముఠా ఆరెస్టు

కర్నూలు సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)యూట్యూబ్లో నకిలీ నోట్ల తయారీ విధానం చూసి, వాటిని తయారు చేసి చలామణీ చేస్తున్న ముఠాను కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో పోలీసులు పట్టుకున్నారు. చేసిన అప్పులు తీర్చేందుకే ఈ దారిని ఎంచుకున్నట్లు నిందితులు చెప్పడం గమనార్హం. పత్తికొండ గ్రామీణ సీఐ రామకృష్ణారెడ్డి కథనం ప్రకారం.. అనంతపురం జిల్లా గుంతకల్, కసాపురం గ్రామాలకు చెందిన షేక్ నూర్ బాషా, ఖాజా, ఖాసీం బంధువులు. రూ.100 నకిలీ నోట్లను జొన్నగిరి గ్రామంలో దుకాణాల వద్ద మార్పిడి చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. విచారించగా వజ్రకరూర్, గుంతకల్, మద్దికెర ప్రాంతాల్లో నకిలీ నోట్లు చలామణీ చేసినట్లు ఒప్పుకొన్నారు. అప్పులు చెల్లించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. ఓ యూట్యూబ్ చానెల్ ద్వారా నకిలీ నోట్ల తయారీ విధానాన్ని తెలుసుకున్నామన్నారు. వీరి నుంచి 27 రూ.100 నకిలీ నోట్లను, రూ.2300 అసలు నగదును స్వాధీనం చేసుకొన్నారు. నకిలీ నోట్లు తయారు చేసేందుకు ఉపయోగించిన జిరాక్స్ మిషన్, ప్రింటర్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం, అపహరణ

రాజమహేంద్రవరం సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్) రాజమహేంద్రవరం నియోజకవర్గం 31వ వార్డులో ఇటీవల ప్రతిష్టించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి రామారావు గారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసి అపహరించుకుపోయారు. ఇది చిల్లర రాజకీయాలకు తెరలేపడమేనని తెలుగుదేశం పార్టీ నేతలు అరోపించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసి అపహరించుకుపోయిన దుండగులను తక్షణమే పట్టుకుని చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# కోర్టు ఆవరణలో షార్ట్ సర్క్యూట్ ..తప్పిన ప్రమాదం

అమలాపురం సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)అమలాపురం జిల్లా కోర్టులో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఛాంబర్ లో కరెంట్ షాట్ సర్క్యూట్ ఘటన జరిగింది. కోర్టు నిర్వహించే సమయంలో తృటిలో తప్పిన పెను ప్రమాదం చోటు చేసుకుంది. భారీ వర్షాలకు చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడడంతో ఈ ఘటన జరిగింది. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపు చేసారు.

# కారు బీభత్సం..ముగ్గురికి గాయాలు

విశాఖపట్నం సెప్టెంబర్ 28, (న్యూస్ పల్స్)నర్సీపట్నం ఐదు రోడ్ల సెంటర్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. మైనర్ బాలుడు కారు డ్రైవింగ్ చేస్తూ ఆగిన కారును సెల్ఫ్ కొట్టిన వెంటనే కారు ఎదురుగా ఉన్న నాలుగైదు బైకులు ఢీకొని టెలిఫోన్ స్తంభం ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ముగ్గురు గాయాలు కావడంతో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఒక పరిస్థితి విషమంగా ఉండడంతో వైజాగ్ కేజీహెచ్ కు తరలించారు. యాక్సిడెంట్ సంబంధించి పుర్తి సమాచారం తెలియాల్సి ఉంది

# నంద్యాల పురపాలక సంఘాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం







నంద్యాల సెప్టెంబర్ 28( విభారె) :-నంద్యాల పురపాలక సంఘాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం అన్ని నంద్యాల పురపాలక సంఘ చైర్మన్ షేక్ మాబున్నిషా అన్నారు. మంగళవారం నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ సమీక్ష సమావేశ భవనంలో నంద్యాల పురపాలక సంఘ చైర్మన్. షేక్ మాబున్నిషా.నంద్యాల పురపాలక సంఘ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి నాగ వెంకట శ్రీధర్. పాంషావలి .లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. నంద్యాల పురపాలక సంఘ చైర్మన్ షేక్ మాబునిషా మాట్లాడుతూ మంగళవారం నాడు జరిగిన సమావేశంలో అజండా కు ఆమోదముద్ర వేయడమైనదని తెలిపారు .నంద్యాల పురపాలక సంఘములో 3 బుట్టలను ప్రతి ఇంటికి పంపిణీ పూర్తి చేసిన మొదటి పురపాలక సంఘం మనదే అన్నారు .మంగళవారం నాడు జరిగిన సమావేశంలో కొంతమంది కౌన్సిలర్లు 6 వ వార్డ్ పురంధర్ కుమార్. కో ఆప్షన్ నెంబర్. సుబ్రమణ్యం. తదితరులు మాట్లాడుతూ మన గౌరవ శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి వార్డులోని ప్రజల నుండి నేరుగా

## నంద్యాల పురపాలక సంఘ చైర్మన్ షేక్ మాబున్నిషా

ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారాలు చేస్తున్నారన్నారు . కొన్ని వార్డుల్లో అసంపూర్ణంగా నిలిచిపోయిన మురుగు కాలువలను కూడా పూర్తి చేయించేలా చర్యలు గైకొన్నాడని తెలిపారు . వార్డులలో అర్హులై పింఛన్ లు రాని వారికి అధికారులతో సంప్రదించి పెన్షన్ వచ్చేలా చేశారన్నారు . కో ఆప్షన్ నెంబర్ పడకల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నూతన విద్యా విధానం 20 20 కి సంబంధించిన వివరాలను కమిషనర్ తెలియచేయాలని కోరినారు. అందుకు కమిషనర్ ఈ విద్యా విధానంపై పూర్తిగా వివరించారు. అంతేకాకుండా పట్టణంలోని పాఠశాలలో నిర్వహించే నాడు నేడు కార్యక్రమం మన నంద్యాల పట్టణంలోని కొన్ని పాఠశాలల్లో నిర్వహించవలసి ఉ ందని అందుకు సంబంధించిన ప్రతిపాదనలను శ్రీయుత జిల్లా కలెక్టర్ కు సమర్పించామని తెలియజేశారు .34 వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ అలీ మాట్లాడుతూ .పట్టణంలో మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ .కోవిడ్ వ్యాధులు ప్రబలుతూనే ఉ న్నాయన్నారు. వీటి పై చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల పురపాలక సంఘం లో పారిశుద్ధ్య కార్మికులను ఇంకా అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో ఉదయం .సాయంకాల.సమయంలో ఫాగింగ్ చేయించాలని కోరినారు. కౌన్సిలర్ లు కోరిన విధంగా సంబందిత అధికారుల తో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తామని ఆమె అన్నారు.

## విద్యార్థి సంఘం పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలి..

### ఎన్ ఎస్ యు ఐ

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28( విభారె) పట్టణంలో విద్యార్థి సమస్యలపై పోరాడే నాయకులపై కేసులు పెట్టడం చాలా దారుణమని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాయలసీమ యూనివర్సిటీ ఇంచార్జ్ ధోని రాజు. మాట్లాడుతూ యూనివర్సిటీ లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది మెడిసిన్ కోసం బయటకు వెళ్తున్న విద్యార్థులపై అసభ్యకర పదజాలంతో దూషించడం చాలా బాధాకర విషయం అలా చేసినటువంటి సెక్యూరిటీ గార్డు పై అధికారులు చర్యలు తీసుకోకుండా విద్యార్థుల పక్షాన న్యాయం కోసం పోరాడిన విద్యార్థి సంఘాల నాయకులు పై కేసులు పెట్టడం ఇది ఏమాత్రం సరికాదని మరియు అదే విధంగా అక్కడ పని చేస్తున్నటువంటి సెక్యూరిటీ కార్డు ను వెంటనే తొలగించాలని విద్యార్థి సంఘాల డిమాండ్ చేయడం జరిగింది యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించడం విఫలమైన అటువంటి అధికారులు పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకుడు అయినటువంటి కర్నూలు జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు వీరేష్ యాదవ్ సెక్రెటరీ మహేశ్వరయ్యా మహేష్. పాల్గొనడం జరిగింది

# భగత్ సింగ్ విప్లవం నేటి పోరాట యువతకు స్ఫూర్తి...




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28( విభారె) పట్టణంలో భగత్ సింగ్ 114వ జయంతి సందర్భంగా ఎమ్మిగనూరు ఏ ఐ ఎస్ ఏ కార్యాలయంలో నిర్వహించిన భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. భగత్ సింగ్ జయంతిని ఉద్దేశించి ఏఐఎస్ఎ టౌన్ అధ్యక్షులు అర్జున్ యాదవ్ మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందని.విప్లవానికి మారు పేరు భగత్‌సింగ్. పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం. స్వాతంత్ర్య పోరాటంలో యువ రక్తంతో దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన త్యాగశీలి. నేటి యువతకు ఆదర్శప్రాయుడే కాకుండా రోల్ మోడల్ అని అన్నారు. ఇటువంటి విప్లవనేత జయంతిని పురస్కరించుకుని పాలకుల వినాశకర విధానాలపై గళం విప్పేందుకు యువత నడుంబిగించాలని అన్నారు.ఏఐఎస్ఎ భగత్ సింగ్ ఆశయాలను సాధించేందుకు నడుం బిగించింది అని అన్నారు అదేవిధంగా భవిష్యత్తులో అనేక విద్యారంగ సమస్యలపై భగత్ సింగ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఏఐఎస్ఏ పోరాటాలకు ముందు ఉంటుందని అన్నారు. భగత్‌సింగ్ వంటి మహోన్నత ఆదర్శప్రాయుని స్ఫూర్తిని నేటి యువత స్మరించుకుంటేనే చాలదు.ఆ స్ఫూర్తితో అవినీతి, మతోన్మాదం, అశ్రితపక్షపాతంతో నిండిపోయిన మన పాలకుల ఉచ్చులో నుంచి యువతను బయట పడేయకుంటే దేశం మరో 100 ఏళ్లు వెనక్కుపోతుందేమోనన్న ఆందోళన కలిగిస్తుంది. స్వాతంత్ర్య సాధనకు 200 ఏళ్లు పడితే, దాని ఫలాలు అందరికీ అందడానికి ఎన్నేళ్లు పట్టాలని నేటి పాలకులను నిలదీసే స్థాయికి నేటి యువత తన పయనాన్ని నిర్దేశించుకోవాలి.భగత్‌సింగ్ కాలంలో సామ్రాజ్యవాదం ఒక కోణంలోనే తన దోపిడీని సాగిస్తే, నేడు పెట్టుబడిదారీ సమాజం తన సామ్రాజ్యవాద దాహాన్ని జెడలు విప్పి వందల కోణాల్లో తన దోపిడీని పీడిత ప్రజలపై ఎక్కుపెడుతున్నది. దీన్ని గమనించాల్సిన యువతరం చూసీచూడనట్లు, తన వ్యాపకమే చూసుకుంటే భవిష్యత్తరాలు క్షమించవు!ఇప్పటి వరకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం వరకే నినదించిన ప్రపంచం, సామ్యవాదం వైపు చూడక తప్పదని ప్రపంచంలోని లాటిన్ అమెరికా, యూరప్ ఖండాల పరిణామాలు ఋజువు చేస్తున్నాయి. దీనికి ధీటుగానే దేశీయంగా ప్రస్తుత మతోన్మాద పాలకుల చర్యలను, ప్రపంచబ్యాంకు విధానాలు నెత్తినెక్కించుకున్న నేతల తలరాతలను మార్చాల్సింది కూడా భగత్‌సింగ్ వారసులుగా నేటి యువతరమే.విద్యను కాషాయీకరణ దిశగా, చరిత్రను వక్రభాష్యాలు అద్దించడానికి ప్రయత్నిస్తున్న ఉన్మాద చర్యలను అనునిత్యం ఎదిరించాలి. దేశ సంపదను కొల్లగొట్టే చర్యలపై ఒక కన్నేసి ఉంచాలి. అందరికీ విద్య, ఉపాధి సాధన తక్షణ కర్తవ్యంగా ఉంటూనే, దేశ సంపదను ప్రజలందరికీ చెందేలా ఉవ్వెత్తున ఉద్యమించడమే భగత్‌సింగ్ లాంటి విప్లవ కిశోరాలకు మనమిచ్చే నిజమైన నివాళి. ఆయన త్యాగాన్ని వృథా కానీయకుండా ఈ దేశానికి ఒక దశ, దిశ నిర్దేశించే విధంగా ఈ 114వ జయంతి రోజున యువత ప్రతినబూనాలి.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఏ నాయకులు వెంకటేష్,జిలాన్, ప్రవీణ్ , వీరేష్ ,సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 114 వ జయంతి వేడుకలు

## సీపీఎం



డోన్ , సెప్టెంబర్ 28( విభారె) :సీపీఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 114 వ జయంతి వేడుకలను నిర్వహించారు, స్థానిక సీపీఎం పార్టీ ఆఫీసు నందు మంగళవారం ఉదయం సీపీఎం నాయకులు శివరాం మాట్లాడుతూయువతరానికి భగత్ సింగ్ ఆదర్శప్రాయుడని అటువంటి మహోన్నత వ్యక్తి జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టి.శివరాం,పార్టీ నాయకులు పి.రామాంజనేయులు,ఏ.వి. భాస్కర్ రెడ్డి,నక్కీ శ్రీకాంత్,కోయిలకొండ నాగరాజు పిలుపునిచ్చారు,మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి. కొండయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,అనంతరం పై నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28 న నేటి పాకిస్తాన్ లోని బంగా గ్రామంలో జన్మించాడు అని తన 13 వ ఏట విద్యార్థి దశలోనే అతిపిన్న వయస్సులో భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల ఉక్కు సంకెళ్ళ నుండి విముక్తి కోసం జరుగుతున్న స్వాతంత్ర ఉద్యమంలో, మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ ఉద్యమానికి ఆకర్షితుడై తన మిత్రులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి పాల్గొన్నాడన్నారు,ఇతని పోరాట ధాటికి తట్టుకోలేని బ్రిటిష్ ప్రభుత్వం అక్రమ కేసులతో నిర్బంధించి ఉరిశిక్ష ఖరారు చేసింది అన్నారు.తన కుమారుడిని క్షమించమంటూ భగత్ సింగ్ తండ్రి బ్రిటిష్ ప్రభుత్వాన్ని అభ్యర్థించినప్పుడు,"నా విడుదల కన్నా నా మరణం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూలదోయ గలదన్న విశ్వాసం నాకున్నదని"అభ్యర్థనను ఉపసంహరించుకోవాలని తండ్రికి చెప్పిన ధీశాలి భగత్ సింగ్ అన్నారు.భరతమాత విముక్తి కోసం 1931 మార్చి 23 న ఉరికొయ్యను ముద్దాడిన త్యాగధనుడు భగత్ సింగ్ అన్నారు,అటువంటి త్యాగదనుల వల్ల వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను నేటి పాలకులు అనుభవిస్తున్నారు తప్ప సామాన్య ప్రజలకు అందడం లేదని అందుకే యువతరం భగత్ సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో షమీం బేగం,అక్బర్,శ్రీను,విజయ్,ఆదినారాయణ రెడ్డి,మహేష, సూరన్న,బాలు,కిట్టు తదితరులు పాల్గొన్నారు

## టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులుగా శ్రీ రాజేష్‌శర్మ ప్రమాణస్వీకారం

తిరుమల,సెప్టెంబర్ 28( విభారె), టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులుగా శ్రీ రాజేష్‌శర్మ మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఆలయంలోని బంగా రు వాకిలి వద్ద టిటిడి అదనపు ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి శ్రీ రాజేష్‌శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శిం చుకున్న అనంతరం రంగనాయకుల మం డపంలో వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలను, చిత్రపటం, కాఫీ టేబుల్ బుక్‌ను అదనపు ఈవో అందిం చారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు శ్రీ రమేష్ బాబు, శ్రీమ తి సు ధారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## పిచి తుగ్లక్ పరిపాలన చూసి విసుగు పోయిన ప్రజలు

**రాబోయే రోజుల్లో మనదే అధికారం పాలకుర్తి తిక్కరెడ్డి**

కౌతాళం సెప్టెంబర్ 28( విభారె) ::రాబోయే రోజుల్లో మన తెలుగు దేశం పార్టీ దే అధికారం అని మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారు అన్నారు వారు కోసిగి మండలంలోని గెలిచిన ఐదుగురు యం పి టి సి లు కోసిగి మండలం సీనియర్ నాయకులు కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తు రెడ్డి తో కలిసి మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారు ని రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు ని తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి గారు ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కరెడ్డి గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ కచ్చితంగా అధికారం లోకి వస్తుంది అని నారా చంద్రబాబు నాయుడు గారు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారాని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కోసిగి మండలంలోని యం పి టి సి లు కోసిగి 1 నాడిగేని శివాని కోసిగి 2 భవనాసి రాజు పల్లెపాడు పై ఇంటి పల్లవి చిర్తనకల్ గట్టు లక్ష్మి జుమ్మలదిన్ని తలారి హనుమంతు ఐదు గురు కలిసి మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చితలగేని నర్సిరెడ్డి తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి జ్ఞానేష్ నాడిగేని వీరారెడ్డి తాయన్న రంగన్న నర్సిరెడ్డి కప్పయ్య గోపాల్ భీమయ్య కోరివి హనుమంతు యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి సల్మాన్ రాజు మారేష్ తెలుగు యువత మహదేవ వెంకటేష్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూమర్స్ కు చెక్ పెట్టిన 'భీమ్లా నాయక్'




వకీల్ సాబ్' సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ నటిస్తున్న రీమేక్ "భీమ్లా నాయక్". ఇందులో రానా దగ్గుబాటి మరో హీరోగా నటిస్తుండగా.. పవన్ భార్యగా నిత్యా మీనన్ నటిస్తోంది. మలయాళ బ్లాక్ బస్టర్ 'అయ్యప్పనుమ్ కోశీయుమ్' చిత్రానికి కొన్ని మార్పులు చేర్పులు చేసి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ స్క్రిప్ట్ రెడీ చేశారు. సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో నిలపనున్నట్లు మేకర్స్ ఇది వరకే ప్రకటించారు. అయితే ఈ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయడానికి నిర్మాతలు సుముఖంగా ఉన్నారని.. ఇప్పటికే బేరసారాలు జరుగుతున్నాయని రూమర్స్ వచ్చాయి.ఈ నేపథ్యంలో 'భీమ్లా నాయక్' చిత్రాన్ని థియేటర్లలోనే విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ సినిమాని 2022 జనవరి 12వ తేదీన విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీంతో పవన్ కళ్యాణ్ సినిమాని డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారనే రూమర్స్ కు చెక్ పడింది. కాగా నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ - రిటైర్డ్ హవల్దార్ మధ్య అహం ఆత్మ గౌరవం వల్ల ఏర్పడిన పరిణామాల కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన 'భీమ్లా నాయక్' ఫస్ట్ గ్లిమ్స్ - ఫస్ట్ సాంగ్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. ఈ చిత్రానికి థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. రవి కె చంద్రన్ సినిమాటోగ్రఫీ అందించగా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు స్వీకరించారు.

# దసరా తరువాతే 'దృశ్యం 2

విక్టరీ వెంకటేష్ హీరోగా మలయాళ డైరెక్టర్ జీతు జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "దృశ్యం 2". ఇది 'దృశ్యం' సినిమాకు సీక్వెల్.. ఈ ఏడాది ప్రారంభంలో ఓటీటీలో విడుదలైన మోహన్ లాల్ 'దృశ్యం 2' చిత్రానికి అధికారిక రీమేక్. ఇందులో వెంకీ భార్యగా సీనియర్ హీరోయిన్ మీనా నటిస్తోంది.



శరవేగంగా షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. అయినప్పటికీ ఈ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేస్తారా? లేదా థియేట్రికల్ రిలీజ్ కు వెళ్తారా? అనే దానిపై మేకర్స్ ఇంతవరకు క్లారిటీ ఇవ్వలేదు.అయితే వెంకటేష్ నటించిన 'నారప్ప' బాటలోనే "దృశ్యం 2" చిత్రాన్ని కూడా డైరెక్ట్ ఓటీటీ విధానంలో విడుదల చేస్తారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే నిజమని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ముందుగా థియేట్రికల్ రిలీజ్ కే మొగ్గు చూపిన మేకర్స్.. ఫ్యాన్సీ ఆఫర్ రావడంతో ఓటీటీ విడుదలకు వెళు న్నట్లు చెప్పుకుంటున్నారు. 'నారప్ప' ను తీసుకున్న అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీయే.. ఈ సినిమా రైట్స్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.దసరా కానుకగా 'దృశ్యం 2' చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కి పెట్టే అవకాశం ఉందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ మూవీ మాతృక కూడా ఇదే ఫ్లాట్ ఫార్మ్ లో ప్రసారమైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం విజయ దశమి తరువాతే ఈ సినిమాని ఓటీటీలో విడుదల చేస్తారని తెలుస్తోంది. దీనిపై మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన ఇస్తారేమో చూడాలి.కాగా 'దృశ్యం 2' వెంకటేష్ కెరీర్ లో వస్తున్న 75వ సినిమా. 'దృశ్యం' ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే ఈ సినిమా మొదలవుతుంది. పోలీసులు తిరగదోడిన పాత కేసు వల్ల రాంబాబు ఫ్యామిలీ ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది?.. తమ తెలివితేటలతో ఎలా బయటపడ్డారు? అనే అంశాలతో థ్రిల్లింగ్ గా ఈ కథ చెప్పబోతున్నారు. ఈ చిత్రంలో ఎస్తర్ అనీల్ - కృతికా - సంపత్ నంది - పూర్ణ - నదియా - నరేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.సురేష్ ప్రొడక్షన్స్ - మాక్స్ మూవీస్ - రాజ్ కుమార్ థియేటర్స్ బ్యానర్స్ పై 'దృశ్యం 2' రూపొందుతోంది. డి.సురేష్ బాబు - ఆంటోనీ పెరుంబవూర్ - రాజ్ కుమార్ సేతుపతి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సతీష్ కురూప్ సినిమాటోగ్రఫీ అందించగా.. మార్తాండ్ కె.వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేశారు.

# అందగత్తె చేతిలో అన్ని సినిమాలు ఉన్నాయా?

నిధి అగర్వాల్ .. అందాల మందుపాత్ర .. మత్తెక్కించే మత్తు పాత్ర. కుర్రాళ్లంతా ఆమె కళ్లకి కనకాభిషేకాలు చేస్తుంటారు .. ఆమె చూపుల వాకిళ్లలో జాగారాలు చేస్తుంటారు. ఎద అందాలకు ఎక్కువ స్వేచ్ఛను ఇచ్చే ఈ పిల్ల .. పిలగాళ్లందరినీ తన ఇన్ స్టా చుట్టూ తిప్పుకుంటోంది .. ఫాలోవర్స్ జాబితాలో పోలోమంటూ వాళ్లంతా చేరేలా చేస్తోంది. ఈ బ్యూటీ సినిమాకి .. సినిమాకి మధ్య గ్యాప్ వచ్చేసరికి కుర్రాళ్లంతా బెంగపెట్టేసుకున్నారు. సోషల్ మీడియాలో కనిపించడం ఆలస్యమైతే తిట్టేసుకున్నారు. అంతలా తన అందచందాలతో ప్రభావితం చేస్తోంది.తనని అంతగా ఆరాధిస్తున్న కుర్రాళ్లని ఇంతలా ఇబ్బంది పెట్టకూడదని అనుకుందేమో మళ్లీ సోషల్ మీడియాలో తన దూకుడు పెంచింది. దాంతో పిలగాళ్ల ఫీవర్ తగ్గిపోయింది .. అలకను పక్కన పెట్టేసి అందరూ కూడా ఈ అందగత్తె చుట్టూ చేరిపోయారు. అయితే ప్రస్తుతం తాను తొమ్మిది సినిమాలకి డబ్బింగ్ చెబుతున్నాని ఆమె చెప్పడంతో ఒక్కసారిగా షాక్ అయ్యారు. తమకి తెలియకుండా .. కనీసం ఒక్క మాటైనా చెప్పకుండా ఈ సుందరి ఇన్ని సినిమాలు ఎప్పుడు ఒప్పేసుకుంది? అనుకుంటూ ఆశ్చర్యపోతున్నారు.తమకి తెలిసి ఆమె పవన్ సరసన 'హరిహర వీరమల్లు' సిసినిమా చేస్తోంది. ఇక మహేశ్ మేనల్లుడు గల్లా అశోక్ జోడీగా ఒక సినిమా చేస్తోంది. తమిళ సినిమాలు రెండు మూడు చేతిలో ఉండొచ్చు. కానీ ఈ తొమ్మిది సినిమాలు ఎక్కడివి? ఏ భాషలో చేస్తోంది? డబ్బింగ్ దశకు వచ్చేవరకూ వాటి తాలూకు అప్ డేట్లు ఎందుకు ఇవ్వలేదు? అని చాలా ఫీలైపోతున్నారు. బహుశా ఆ జాబితాలో కన్నడ .. హిందీ సినిమాలు ఏమైనా ఉన్నాయేమో తెలియదు. మొత్తానికి తాను చాలా బిజీగా ఉన్నాననే విషయాన్ని మాత్రం ఒక్క పోస్టులో చెప్పేసింది.ఈ అందగత్తె తెలుగులోకి అడుగు పెడుతూనే అక్కినేని ఫ్యామిలీ హీరోలతో వరుసగా రెండు సినిమాలు చేసింది. అయితే ఈ రెండు కూడా ఆమెకి అంతగా కలిసి రాలేదు. ఈ అమ్మాయిని స్విమ్మింగ్ పూల్ పక్కన చూపిస్తే ఇలాగే ఉంటుందని చెప్పేసి 'ఇస్మార్ట్ శంకర్' సినిమాలో పూరి ఆమెతో బీచ్ లో సందడి చేయించాడు. మాస్ ఆడియన్స్ ను ఒక ఊపు ఊపేశాడు. ఈ పిల్ల అందాలు దగ్గర నుంచి చూడటానికి సముద్రం కొంచెం ముందుకు వచ్చిందని కూడా అప్పట్లో చెప్పుకున్నారు. ఈ సినిమా నుంచి ఈ అమ్మాయికి అవకాశాలు పెరుగుతూ పోతున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాదిలో వరుస సినిమాలతో ఈ కుర్ర మందారం మిగతా హీరోయిన్లకు గట్టిపోటీ ఇవ్వబోతోందన్న మాట.



# టీమిండియాలోకి శ్రేయస్.. ఆ నలుగురిపై వేటు పడనుందా..



టీ20 ప్రపంచకప్ జట్టుకు ఎంపికైన 15 మంది సభ్యుల భారత బృందంలో నలుగురు ఆటగాళ్ల ఫామ్ ప్రస్తుతం బీసీసీఐని కలవరపెడుతుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, హార్ధిక్ పాండ్యా, రాహుల్ చాహర్‌లు.. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలమయ్యారు. యూఏఈ వేదికగా జరుగుతున్న రెండో దశలో ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు ఆడిన ఇషాన్ కిషన్(11, 14, 9 పరుగులు), సూర్యకుమార్ యాదవ్(3, 5, 8 పరుగులు), రాహుల్ చాహర్(ఒక్క వికెట్) దారుణమైన గణాంకాలను నమోదు చేయగా.. చాలా కాలంగా ఫిట్‌నెస్ సమస్యలు, ఫామ్ లేమితో సతమతమవుతున్న ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా ఈ ఏడాది ఐపీఎల్‌లో ఒక్క బంతి కూడా బౌల్ చేయకపోవడంతో పాటు బ్యాటింగ్‌లో 8 ఇన్నింగ్స్‌ల్లో 7.85 సగటున పరుగులు చేసి ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో ఈ నలుగురు ఆటగాళ్ల ఎంపికపై బీసీసీఐ, సెలెక్టర్లు పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఫామ్‌లో లేని వీరిని తప్పించి ఐపీఎల్‌లో రాణిస్తున్న దేవ్‌దత్ పడిక్కల్/ శిఖర్ ధవన్, శ్రేయస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్/ దీపక్ చహర్, చహల్‌లకు అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రపంచకప్ జట్టులో మార్పులు చేర్పులు చేసేందుకు బీసీసీఐకి అక్టోబర్ 10 వరకు అవకాశం ఉన్న నేపథ్యంలో మార్పులు తథ్యమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఈ విషయమై బీసీసీఐకి చెందిన ఓ అధికారి స్పందించారు. ప్రస్తుతం ఆ నలుగురు ఫామ్ ఆందోళనకరంగానే ఉన్నప్పటికీ.. మరో 12 రోజుల సమయం(మిగతా ఐపీఎల్ మ్యాచ్‌లు) ఉన్నందున వాళ్లు తిరిగి ఫామ్‌లోకి వస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి కూడా గత కొంతకాలంగా ఫామ్‌లో లేకపోయినా.. ఇప్పుడు వరుస హాఫ్ సెంచరీలతో తిరిగి ఫామ్‌లోకి వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించాడు. సూర్యకుమార్, ఇషాన్ కిషన్ టీమిండియా తరఫున రాణించారని.. రాహుల్ చాహర్ తొలి దశలో పర్వాలేదనిపించాడని.. ఒక్క హార్ధిక్ పాండ్యా విషయమే బీసీసీఐకి తలనొప్పిగా మారిందని సదరు అధికారి చెప్పుకొచ్చాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**